News Daily

ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :46 | ఖమ్మం | బుధవారం, ఏప్రిల్ 3, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


## రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ ఉందంటే అది బీఆర్ఎస్ మాత్రమే!

- లోక్ సభ ఎన్నికల తర్వాత రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డి అయిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నామని వ్యాఖ్య
- మల్కాజ్‌గిరిలో మనకు బీజేపీతోనే పోటీ అన్న కేటీఆర్



సీకే న్యూస్ హైదరాబాద్ :లోక్ సభ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం పక్కా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ విషయంపై ఆయన ఎందుకు స్పందించడం లేదు? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి జేబుదొంగల మాదిరి జేబులో కత్తెర పెట్టుకొని తిరుగుతాడంట. మెడలో పేగులు వేసుకొని తిరిగేవాడు ముఖ్యమంత్రా? అని విమర్శించారు. ప్రభుత్వాన్ని పడగొడితే మానవబాంబు అవుతానని అంటున్నాడు..

వివరాలు 2లో..

# వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు వర్షాకాలం ఎప్పుడు వస్తుందో తెలియదా?

- ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణకు చేసిన అన్యాయం తమకు తగులుకుందన్న రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ వచ్చింది, కరవు వచ్చిందని అనడం సరికాదన్న ముఖ్యమంత్రి
- కేసీఆర్ పాపాల కారణంగా వరుణదేవుడు వర్షాలు కురిపించడం లేదని ఎద్దేవా



సీకే న్యూస్ హైదరాబాద్ : కేసీఆర్ చేసిన పాపాలు ఎలాగైతే తగిలి ఆయన పిల్లలు జైలుకెళ్తున్నారో... అలాగే ముఖ్యమంత్రి గా తెలంగాణకు చేసిన అన్యాయం తమకు తగులుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తాను చేసిన పాపాలు తమ ఖాతాలో రాయాలని భావిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ వచ్చింది, కరవు వచ్చిందని అంటున్నారని... కానీ అసలు మేం వచ్చింది ఎప్పుడు? కరవు తెచ్చింది ఎప్పుడు? అని ధ్వజమెత్తారు. వేల పుస్తకాలు చదివిన కేసీఆర్‌కు వర్షాకాలం ఎప్పుడు వస్తుంది? చలికాలం ఎప్పుడు వస్తుందో తెలియదా? అని ప్రశ్నించారు. చలికాలమైన డిసెంబర్‌లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని... అలాంటప్పుడు వర్షాలు పడలేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ పాపాల కారణంగానే వరుణదేవుడు వర్షాలు కురిపించడం లేదని ఎద్దేవా చేశారు. 'నీ వారసత్వంగా కరవుతో పాటు 7 లక్షల కోట్ల రూపాయల అప్పు కూడా మాకు అప్పగించావని' కేసీఆర్‌పై మండిపడ్డారు. తాము రోజుకు 18 గంటలు కష్టపడి రాష్ట్రాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

కేసీఆర్ సూర్యాపేటలో మాట్లాడుతుంటే మైక్ ఆగిపోయిందని... కానీ వారికి సాంకేతిక సమస్య వస్తే కరెంట్ ఉండటం లేదని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో తుక్కుగూడలోనే ఆరు గ్యారెంటీలు ఇచ్చామన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఐదింటిని ఇప్పటికే అమలు చేసినట్లు చెప్పారు. ఈ నెల 6న తుక్కుగూడలో కాంగ్రెస్ బహిరంగ సభ ఉంటుందని.. అక్కడే జాతీయ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. ఈ సభకు ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పలువురు ముఖ్యనేతలు వస్తున్నట్లు చెప్పారు.

## అవినాశ్ హంతకుడు... కడపలో అతడు గెలవకూడదనే నేను పోటీ చేస్తున్నా

- ఏపీలో పలు ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్
- కడప ఎంపీ స్థానం అభ్యర్థిగా షర్మిల
- హంతకుడు అవినాశ్ ను ఎంపీ కానివ్వకపోవడమే తన లక్ష్యమని వెల్లడి
- ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి



వివరాలు 2లో..

## బీఆర్ఎస్ పెద్దల అండతో రాధాకిషన్ రావు అరాచకాలు చేశాడు..

## నా ఫోన్ కూడా ట్యాప్ చేశాడు

### డీజీపీకి చికోటి ప్రవీణ్ ఫిర్యాదు

- తనపై పీడీ యాక్ట్ కేసు పెడతానని బెదిరించినట్లు వెల్లడి
- తన ఫోన్‌ను ట్యాపింగ్ చేసి తన కదలికలపై నిఘా పెట్టారని ఆవేదన
- రాధాకిషన్ రావు చాలామంది జీవితాలను నాశనం చేశాడని మండిపాటు

వివరాలు 2లో..



సీకే న్యూస్ హైదరాబాద్ :బీఆర్ఎస్ పెద్దల అండతో రాధాకిషన్ రావు అరాచకాలు చేశారని, తన ఫోన్‌ను కూడా ట్యాపింగ్ చేశారని చికోటి ప్రవీణ్ కుమార్ మంగళవారం డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం చికోటి ప్రవీణ్ మాట్లాడుతూ... తనపై

## మీరంతా అరుంధతి సినిమా చూశారా?

మదనపల్లెలో వైసీపీ మేమంతా సిద్ధం సభ

హాజరైన సీఎం జగన్

చంద్రబాబు, పవన్, మోదీలను టార్గెట్ చేస్తూ విమర్శలు



సీకే న్యూస్ హైదరాబాద్ : ఏపీ సీఎం జగన్ మదనపల్లెలో నిర్వహించిన మేమంతా సిద్ధం సభలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సభ సందర్భంగా ప్రతిపక్ష కూటమి గురించి కూడా మాట్లాడుకుందాం... మాట్లాడదామా, వద్దా? అన్నారు. "ఈ ఎన్నికల్లో మనం పోరాడుతోంది ఎవరితోనో తెలుసా... అబద్ధాలనే పునాదులుగా, మోసాలనే అలవాటుగా మార్చుకున్న ఓ జిత్తులమారి పొత్తుల ముఠాతో యుద్ధం చేస్తున్నాం. ఆ ముఠా నాయకుడి పేరు నారా చంద్రబాబు నాయుడు!

వివరాలు 2లో..

## దేశం మూడ్ ఇప్పుడు ప్రధాని మోదీకి వ్యతిరేకంగా మారింది

- జాతి ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణ
- ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిపై ఇంకా ఆలోచన చేయలేదని వ్యాఖ్య
- సంజయ్ సింగ్ విడుదలతో మద్యం కేసులో నిజం బయటపడుతుందన్న పవార్



సీకే న్యూస్ హైదరాబాద్ :దేశం యొక్క మూడ్ ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా మారిందని ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ అన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా దాడులను ఆయన ఖండించారు. జాతి ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అందుకే ప్రజల మూడ్ (ఆలోతన) మారిందని తాను భావిస్తున్నానన్నారు. ప్రస్తుతం మోదీకి వ్యతిరేక గాలులు వీస్తున్నాయని చెప్పారు. ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిపై ఇంకా ఆలోచన చేయలేదన్నారు. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి లోక్ సభ స్థానాల పంపకాలపై ప్రశ్నించగా తాను జ్యోతిష్కుడిని కాదని

వివరాలు 2లో..

## తన కంటే ఎక్కువ పేరు షర్మిలకు వస్తుందని జగన్ భయపడ్డారు



- జగన్ జైల్లో ఉన్నప్పుడు షర్మిల పాదయాత్ర చేశారన్న సునీత
- కష్టపడి పార్టీని గెలిపించిన షర్మిలను చూసి జగన్ భయపడ్డారని వ్యాఖ్య
- కడప నుంచి పోటీ చేస్తున్న షర్మిలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానన్న సునీత

వివరాలు 2లో..

# రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ ఉందంటే అది బీఆర్ఎస్ మాత్రమే!

- మొదటి పేజి తరువాయి

. కానీ మాకు ఆ అవసరం లేదని... ఆయన పక్కనే నల్గొండ, ఖమ్మం మానవబాంబులే కూలగొడతాయని హెచ్చరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి అయిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని... ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని కోరుకుంటున్నామన్నారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలనీ నెరవేర్చాలన్నారు. రుణమాఫీ చేస్తా అన్న పొంకనాల రెడ్డి.. .రేవంత్ రెడ్డి ఎక్కడ? అని ఎద్దేవా చేశారు. రుణమాఫీ అయినవాళ్లు కాంగ్రెస్‌కు ఓటు వేయండి... మిగతావాళ్లు బీఆర్ఎస్ వేయాలని కోరారు. మహిళలకు రూ.2500 ఇస్తానని చెప్పాడని... కానీ ఎవరికైనా వచ్చాయా? అని ప్రశ్నించారు. రైతులు, ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని... రాష్ట్రంలో ఏ వర్గం కూడా ఇప్పుడు సంతోషంగా లేదన్నారు.

ఏప్రిల్ 1న గ్రూప్ 2 నోటిఫికేషన్ అన్నాడని.. అది కూడా ఇవ్వలేదన్నారు. అప్పుడే కరెంట్ కోతలు మొదలయ్యాయని... బావుల వద్ద పడుకునే రోజులు మళ్లీ వచ్చాయన్నారు. ప్రజలు మోసపోవాలనే కోరుకుంటారని రేవంత్ రెడ్డి ముందే చెప్పాడని... కానీ మనమే తప్పు చేశామన్నారు. మనం చేసిన మంచి పనులను చెప్పుకునేంతగా చెప్పుకోలేదన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన తప్పు జరగకుండా చూసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సెక్యులర్ పార్టీ ఉందంటే అది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. ఉద్వేగాలు కాదు... ఉద్యోగాలు ఇచ్చే వాళ్లు కావాలని అందరికి తెలియజెప్పాలన్నారు.

ఎవరికి వారే అభ్యర్థిగా భావించి... కష్టపడి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

**మనకు బీజేపీతోనే పోటీ**

మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో మనకు పోటీ కాంగ్రెస్‌తో కాదు... బీజేపీతోనే అన్నారు. మల్లారెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించి ఎన్నో రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. ఆయన నియోజకవర్గంలో 10 మున్సిపాలిటీలు ఉంటే అన్నింటికి అన్నీ గెలిచారన్నారు. మేడ్చల్‌లో బీఆర్ఎస్ బలమేందో తెలిసిపోయిందన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సామాజిక సేవలు చేస్తూ మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లోని ప్రజలతో కలిసి మెలిసి ఉన్నారన్నారు. మనకు కాంగ్రెస్‌తో పోటీ లేదు... కేవలం డమ్మీ అభ్యర్థిని మన ప్రాంతంతో సంబంధంలేని వ్యక్తిని నిలబెట్టారన్నారు. చేవెళ్లలో రిజెక్ట్ చేస్తే ఇక్కడ బలవంతంగా నిలబెట్టారన్నారు.

# మీరంతా అరుంధతి సినిమా చూశారా?

- మొదటి పేజి తరువాయి

మీరంతా అరుంధతి సినిమా చూశారా? ఆ సినిమాలో సమాధిలో నుంచి లేచిన పశుపతి లాగా, ఇప్పుడు ఐదేళ్ల తర్వాత చంద్రబాబు అనే పసుపుపతి అధికారం కోసం వదల బొమ్మాళీ వదల అంటున్నాడు... పేదల రక్తం పీల్చేందుకు ముఖ్యమంత్రి కుర్చీని చూసి కేకలు పెడుతున్నాడు. నోటికి వచ్చిన అబద్ధాలు చెబుతున్నాడు. ఈ పసుపుపతి 2014లోనూ ఇదే మాదిరి ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకున్నాడు. ఇంటింటికీ హామీ పత్రం పంపించాడు. రైతులకు రుణమాఫీ అన్నాడు... చేశాడా? పొదుపు సంఘాలకు రుణమాఫీ అన్నాడు... చేశాడా? ఆడబిడ్డ పుట్టగానే మహాలక్ష్మి పథకం కింద రూ.25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు... కనీసం ఒక్కరికైనా ఒక్క రూపాయి అని డిపాజిట్ చేశాడా? ఇంటింటికీ ఉద్యోగం అన్నాడు, ఉద్యోగం ఇవ్వలేకపోతే నెలనెలా రూ.2 వేల నిరుద్యోగ భృతి అన్నాడు... ఇచ్చాడా? అర్హులైన వారికి 3 సెంట్ల స్థలం, కట్టుకునేందుకు పక్కా ఇల్లు అని హామీ ఇచ్చారు... హామీ పత్రం మీద మోదీ బొమ్మ, దత్తపుత్రుడి బొమ్మ కూడా వేసుకున్నారు... చంద్రబాబు సంతకం పెట్టిన పాంప్లెట్ ఇది. కనీసం ఒక్కరికైనా ఒక్క సెంటు స్థలం అయినా ఇచ్చాడా? రూ.10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అన్నాడు, మహిళల రక్షణకు ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఏర్పాటు చేస్తానన్నాడు, రాష్ట్రాన్ని సింగపూర్ ను మించి అభివృద్ధి చేస్తానన్నాడు... ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు... మన మదనపల్లెలో అలాంటిదేమైనా కనిపిస్తోందా? ఇవి ముఖ్యమైన హామీలు... ఆయన మేనిఫెస్టో చూస్తే 650 హామీలు కనిపిస్తాయి.

ముఖ్యమైన హామీల పరిస్థితే ఇలా ఉంటే, ఇక మేనిఫెస్టో సంగతి దేవుడెరుగు! ఆ మేనిఫెస్టో ఎవరికీ కనపడదు... ఎన్నికలైపోగానే చెత్తబుట్టలో ఉంటుంది... గతంలో జరిగింది ఇదే! మరి ఇదే పొత్తు, ఇదే ముగ్గురు, ఇవే పార్టీలు... గతంలో ఇచ్చిన హామీలేవీ నెరవేర్చకుండా, మీటింగులు పెడుతూ మరోసారి ఇదే డ్రామా ఆడుతున్నారు. 2014 కంటే ఇంకా ఎక్కువ హామీలు ఇస్తూ మరో మేనిఫెస్టోతో డ్రామాకు తెరలేపుతున్నారు. మళ్లీ ఇదే ముగ్గురు కలిసి ఇంటింటికీ బంగారం, ఇంటికో బెంజ్ కారు అంటున్నారు... సూపర్ సిక్స్ అంటున్నారు! దీని గురించి ప్రజలు ఆలోచించాలి. మళ్లీ పేదల రక్తం పీల్చేందుకు వస్తున్న ఈ పశుపతిని, ఈ పసుపుపతిని ఏ ఒక్కరైనా నమ్మవచ్చా? నమ్మినవారిని నట్టేట ముంచి, అధికారం దక్కించుకోవడానికి, మరోసారి మన రాష్ట్రాన్ని దోచుకోవాలన్నది బాబు ప్లాన్.

ఈ మనిషికి అధికారం కావాల్సింది ప్రజలకు మంచి చేయడం కోసం కాదు... వీళ్లకు అధికారం కావాల్సింది దోచుకోవడం కోసం, దోచుకున్నది పంచుకోవడం కోసం. మరి ఇలాంటి బాబుకు, ఇలాంటి కూటమికి బుద్ధి చెప్పాలా వద్దా? ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం వద్దన్న వాళ్లకు బుద్ధి చెప్పాలా వద్దా? పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే కులాల మధ్య సమతుల్యత దెబ్బతింటుందని కోర్టులకు వెళ్లి అడ్డుకున్న ఇలాంటి పార్టీకి సమాధి కట్టండి. ఎస్సీలుగా పుట్టాలని ఎవరు అనుకుంటారు అని ఆ పుట్టుకనే అవమానించిన వారి రాజకీయాలకు చరమగీతం పాడండి. బీసీల తోకలు కత్తిరిస్తా అన్న ఇదే చంద్రబాబు తోకను, ఆ బాబును వెనకేసుకొస్తున్న తోకలను కూడా కత్తిరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టండి. నాన్న గారు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్ తో, మైనారిటీల మనోభావాలతో గత 30 ఏళ్లుగా చెలగాటమాడుతున్న ఈ చంద్రబాబుకు, ఈ కూటమికి 30 చెరువుల నీళ్లు తాగించండి. జరగబోయే ఎన్నికల కురుక్షేత్ర యుద్ధంలో జరగబోయేది ఏంటో తెలుసా... మీకు మంచి చేసిన ఫ్యాను మీ ఇంట్లోనే ఉంటుంది... అధికారంలో ఉంటుంది. ప్రజలను పదే పదే మోసం చేసిన సైకిల్ ఇంటి బయటే ఉంటుంది. బాబు ఇచ్చిన ప్యాకేజిని గటగటా తాగేసి, తన వారిని తాకట్టు పెట్టిన గ్లాసు సింకులోనే ఉంటుంది. ఇది ప్రజల మాట!... అంటూ సీఎం జగన్ ప్రసంగించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వారినీ నిందితులుగా చేర్చాలి: బీజేపీ నేత రఘునందన్ రావు



రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్, వెంకట్రామిరెడ్డి పేర్లనూ నిందితులుగా చేర్చాలని బీజేపీ నేత రఘునందన్ రావు డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రఘునందన్ మాట్లాడారు. ఈ అంశంలో హరీశ్‌రావు నాటకాలను ప్రజలు నమ్మబోరని ఆయన వ్యాఖ్యానించారు. అసలు ఫోన్ ట్యాపింగ్ ఉదంతంపై 2014 నుంచే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఉప ఎన్నికలో రూ.3.5 కోట్లు పట్టుకున్నా.. నాటి కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎందుకు ఫిర్యాదు చేయలేదని రఘునందన్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఐపీఎస్ అధికారి స్టీఫెన్ రవీంద్ర చెప్పిన రూ. 30 కోట్లు ఎక్కడికి పోయాయని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో తాను చేసిన ఫిర్యాదుపై పోలీసులు, ఉన్నతాధికారులు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు.

## భువనగిరి, నల్గొండలలో కచ్చితంగా గెలుస్తాం

- మొదటి పేజి తరువాయి

లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి, నల్గొండలలో కచ్చితంగా గెలుస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తుక్కుగూడలో ఈ నెల 6న బహిరంగసభకు కాంగ్రెస్ సన్నాహాలు చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ సభా ప్రాంగణాన్ని సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు, మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ... తుక్కుగూడలో 10 లక్షల మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. సికింద్రాబాద్ ఎంపీగా దానం నాగేందర్‌ను గెలిపించడమే తమ బాధ్యత అన్నారు. 8న నాంపల్లిలో ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో మరోసారి సమావేశం ఉంటుందన్నారు. భువనగిరి, నల్గొండతో పాటు సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శించారు. కాంగ్రెస్ పదేళ్లు అధికారంలో లేకున్నా ఈసారి గెలిచామన్నారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా సికింద్రాబాద్‌ను పట్టించుకోలేదని ఆరోపించారు. ఆయన మతాల మధ్య గొడవలు పెట్టి గెలవాలని చూస్తున్నారన్నారు. ద

కానీ అది అసాధ్యమన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 40 వేల కోట్లతో మూసీ ప్రాజెక్టును ప్రక్షాళన చేసి అభివృద్ధి చేస్తామన్నారు. కేసీఆర్ కేబుల్ బ్రిడ్జ్ వేసి హైదరాబాద్ అభివృద్ధి అని అంటున్నారని మండిపడ్డారు. హరీశ్ రావు మాటలకు అర్థం లేదన్నారు. కేసీఆర్ చేసిన పాపాల కారణంగానే వర్షాలు కురవడం లేదన్నారు.

## తన కంటే ఎక్కువ పేరు షర్మిలకు వస్తుందని జగన్ భయపడ్డారు

ఏపీ ముఖ్యమంత్రి జగన్ పై వైఎస్ వివేకా కూతురు సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు షర్మిల పాదయాత్ర చేశారని, వైసీపీని గెలిపించారని చెప్పారు. కష్టపడి పని చేసి పార్టీని గెలిపించిన షర్మిలను చూసి జగన్ భయడ్డారని అన్నారు. తన కంటే షర్మిలకు ఎక్కువ పేరు వస్తుందని ఆందోళన చెందారని చెప్పారు. వివేకాను ఎవరు చంపారనే విషయం కడపలో ప్రతి ఒక్కరికీ తెలుసని జగన్ అన్నారని సునీత గుర్తు చేశారు. అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేస్తే మరిన్ని విషయాలు బయటకు వస్తాయని జగన్ భయపడుతున్నారా? అని ప్రశ్నించారు. జగన్ ఎందుకు భయపడుతున్నారనే విషయాన్ని ప్రజలంతా అర్థం చేసుకోవాలని అన్నారు. దీనిపై డిబేట్ జరిగితే విషయాలు బయటకు వస్తాయని చెప్పారు. తనతో నేరుగా మాట్లాడాలంటే సాక్షి ఛానల్ కే వస్తానని, అన్ని విషయాలు మాట్లాడదామని అన్నారు. సాక్షి ఛానల్ కి రావడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు. ‘డప ఎంపీ అభ్యర్థిగా షర్మిల పోటీ చేయబోతున్నారని తనకు తెలిసిందని... ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని సునీత చెప్పారు. షర్మిలను కలిసి సంఘీభావం తెలుపుదామన్నా కుదరని పరిస్థితి ఉందని... తెలంగాణ హైకోర్టుకు రావాల్సి వచ్చిందని అన్నారు.

## అమరావతి నుంచి ప్రతి జిల్లాకు బుల్లెట్ ట్రైన్ నడిపిస్తానని వేసేశాడు అప్పట్లో!

:రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు లోక్ సభ వైసీపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి టీడీపీ అధినేత చంద్రబాబుపై విమర్శనాస్త్రాలు సంధించారు. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పడం చంద్రబాబు రక్తంలోనే ఉందని, ఇలాంటి వారిని సైకాలజీలో ‘పేథలాజికల్ లయర్స్’ అంటారని వ్యంగ్యంగా అన్నారు.

అమరావతి నుంచి ప్రతి జిల్లాకు బుల్లెట్ ట్రైన్ నడిపిస్తానని వేసేశాడు అప్పట్లో అని ఎద్దేవా చేశారు. ఇలాంటి పిట్టలదొర కబుర్లు ఇంకా చెబుతూనే ఉన్నారని, 40 ఏళ్లుగా మైండ్ సెట్ మారనందున సమాజంలో వస్తున్న మార్పులు ఆయనకు అర్థం కావడంలేదని విజయసాయి విమర్శించారు.

“మార్కాపురం వెళ్లి వెలిగొండ ప్రాజెక్టు పనులు తానే సగానికి పైగా పూర్తి చేశానని గడియారం స్తంభం సాక్షిగా నాలుక మడతేశారు. వెలిగొండ పూల సుబ్బయ్య ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 18.7 కిలోమీటర్ల పొడవైన మొదటి టన్నెల్ లో 14 కిలోమీటర్లు పూర్తి చేసింది దివంగత రాజశేఖర్ రెడ్డి అని అందరికీ తెలుసు. 2014-19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం చచ్చీచెడీ 2 కి.మీ టన్నెల్ మాత్రమే తవ్వింది.

వెలిగొండలో రెండు టన్నెల్ పనులను విజయవంతంగా పూర్తి చేసి జాతికి అంకితం చేసింది సీఎం జగన్. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 15 లక్షల మందికి మంచి నీరు సరఫరా అవుతుంది. ఫ్లోరైడ్ పీడ విరగడ అవుతుంది” అని విజయసాయి వివరించారు.

## అవినాశ్ హంతకుడు... కడపలో అతడు గెలవకూడదనే నేను పోటీ చేస్తున్నా

- మొదటి పేజి తరువాయి

అయితే, ఈ నిర్ణయం సులువైంది కాదని తనకు తెలుసని, కుటుంబం నిలువునా చీలుతుందని తెలిసినా నిర్ణయం తీసుకున్నానని స్పష్టం చేశారు.

“నా అనుకున్న వాళ్లను జగనన్న నాశనం చేశారు. చిన్నాన్న వివేకాను చంపించిన వారిని జగనన్న వెనకేసుకొస్తున్నారు. తద్వారా హత్యా రాజకీయాలకు దన్నుగా నిలిచారు. చిన్నాన్న హంతకులను జగనన్న కాపాడుతున్నారు. చిన్నాన్నను హత్య చేయించిన అవినాశ్ కు టికెట్ ఇవ్వడాన్ని తట్టుకోలేకపోయాను. అవినాశ్ ఓ హంతకుడు... కడపలో అతడు మళ్లీ గెలవకూడదనే నేను పోటీ చేస్తున్నా. హంతకుడు అవినాశ్ ను ఎంపీ కానివ్వకపోవడమే నా లక్ష్యం. గత ఎన్నికల్లో వివేకా హత్యను వైసీపీ రాజకీయం కోసం ఉపయోగించుకుంది. నేను కడప ఎంపీగా నిలబడాలనేది చిన్నాన్న కోరిక. ఆయన కోరిక నెరవేర్చేందుకే కడప ఎంపీ బరిలో దిగుతున్నాను. ప్రజలందరూ నన్ను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్నా” అని షర్మిల పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పెద్దల అండతో రాధాకిషన్ రావు అరాచకాలు చేశాడు.. నా ఫోన్ కూడా ట్యాప్ చేశాడు

- మొదటి పేజి తరువాయి

పీడీ యాక్ట్ కేసు పెడతానని బెదిరించారని ఆరోపించారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేసి తన కదలికలపై నిఘా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రాధాకిషన్ రావు చాలామంది జీవితాలను నాశనం చేశాడన్నారు.

**ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక ఆధారాలు సేకరించిన పోలీసులు**

ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు కీలక ఆధారాలను సేకరించారు. భుజంగరావు, తిరుపతన్న రిమాండ్ నివేదికలో కీలక అంశాలను పోలీసులు పొందుపరిచారు. వారిద్దరూ తమ నేరాలను అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. అలాగే విచారణలో ప్రణీత్ రావు కీలక వివరాలు వెల్లడించినట్లు పోలీసులు వెల్లడించారు.

## దేశం మూడ్ ఇప్పుడు ప్రధాని మోదీకి వ్యతిరేకంగా మారింది

- మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ చిన్న చిన్న అంశాలపై దృష్టి సారిస్తున్నారని, కానీ వేలాది చదరపు కిలో మీటర్ల భారత భూభాగాన్ని చైనా స్వాధీనం చేసుకోవడంపై ఆయన మౌనంగా ఉన్నారని ఆరోపించారు. కానీ ఇందిరాగాంధీపై విమర్శలు చేస్తున్నారన్నారు. జాతి ప్రయోజనాలపై ఆయన నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు.

సంజయ్ సింగ్ విడుదలతో నిజం బయటపడుతుంది

మద్యం పాలసీ కేసులో అరెస్టైన ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై శరద్ పవార్ స్పందించారు. సంజయ్ సింగ్‌ను అరెస్ట్ చేసి అతడికి అన్యాయం చేశారని, ఇప్పుడు ఆయన విడుదల కావడం శుభ పరిణామమన్నారు. ఆయన విడుదల కావడంతో ఇప్పుడు దేశానికి నిజం తెలుస్తుందన్నారు.

# 5k రన్ కార్యక్రమం నిర్వహణ

- రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కార్యక్రమం.
- ఓటును సద్వినియోగం ఓ బాధ్యత.
- షాద్ నగర్ మినీ స్టేడియం నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు
- పాల్గొన్న షాద్ నగర్ ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో,మరియు అధికారులు ప్రజలు




శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం : ఏప్రిల్ 2 (సి.కె న్యూస్) ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో ఓటు సద్వినియోగం చేసుకోవడం తమ బాధ్యతగా భావించాలని షాద్ నగర్ ఆర్డిఓ వెంకట్ మాధవులు రావు మరియు మున్సిపల్ కమిషనర్ వెంకన్న ఎమ్మార్వో ప్రార్థిసారథి అన్నారు. షాద్ నగర్ ఆర్డిఓ కార్యాలయం ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కార్యక్రమంపై 5%ని% రన్ నిర్వహించారు. షాద్ నగర్ పట్టణంలోని మినీ స్టేడియం నుంచి బస్టాండ్ ముఖ్య కూడలి వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట్ మాధవులు రావు, మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఫరూక్ నగర్ తహసిల్దార్ పార్థసారథి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డిఓ, మాట్లాడుతూ...18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందని, సమయం వచ్చినప్పుడు తమ వజ్రాయుద్దాన్ని వినియోగించి సమర్థమంతమైన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. ప్రతి ఓటు ఎంతో విలువైనదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలనిఓటు హక్కు ప్రయోజనాన్ని వివరించారు.అనంతరం పట్టణ ముఖ్య కూడలిలో మానవహారం నిర్వహించి ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, ఆయా శాఖల అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# వాకాడులో కార్యకర్తలకు విస్తృత సమావేశం



01ఏప్రిల్ సీకే న్యూస్ గూడూరు స్టేట్ బ్యూరో( రమణయ్య) వాకాడు మండలంలోని వాకాడులో బాలకృష్ణ సేవ క్షేత్రంలో గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ మురళీధర్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గం లోని వాకాడు, కోట, చిట్టమూరు నాయకులకు కార్యకర్తలకు విస్తృత స్థాయి సమావేశంలో ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా... ఆంధ్రప్రదేశ్ కమిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్, తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 04-4-2024 తేదీన తిరుపతి జిల్లాలో బస్సు యాత్ర ప్రారంభమైన అనంతరం నాయుడుపేట లో సిద్ధం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభను నాయకులు కార్యకర్తలు అందరూ జయప్రదం చేయాలని కోరినారు. గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చెప్పినారు. వైఎస్ఆర్సిపి పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి ఆ పార్టీలో మంచి స్థానం సంపాదించుకున్న తర్వాత పార్టీని వదిలి వేరే పార్టీల చేరి తల్లి లాంటి పార్టీని తిట్టేవాళ్ళకి ప్రజలు ఎవరు ఓటు వేయరని చెప్పినారు.ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారదులుగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలులో క్షేత్రస్థాయిలో లంచాలకు తాగు లేకుండా కుల మత ప్రాంత వర్గాలకు అతీతంగా అర్హులు ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేయడంలో కీలకంగా ఉన్న వాలంటీర్లపై రాష్ట్ర మాజీ ఎన్నికల ప్రధాన అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ ద్వారా టిడిపి నాయకులు వాలంటీర్లపై ఎన్నికల సంఘానికి అసత్య ఆరోపణలతో ఫిర్యాదులు చేయిస్తున్నారని చెప్పినారు. వాలంటీర్ల అందరికీ వైఎస్ఆర్సిపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు.

# పామాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయండి.

- వేంసూర్ మండల పామాయిల్ రైతులు
- ఎమ్మెల్యే మట్టారాగమయి, మట్టా దయానంద్ కు వినతి పత్రం అందజేత.



సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.సత్తుపల్లి నియోజకవర్గ వేంసూర్ మండలం లోని కల్లూరుగూడెం గ్రామం లో పామాయిల్ ఫ్యాక్టరీ ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలి అని కోరుతూ వేంసూర్ మండల పామాయిల్ రైతులు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్లకు మంగళవారం వినతి పత్రం అందజేసినారు..

ఎమ్మెల్యే మట్టా రాగమయి,డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ వేంసూర్ మండలం లోని సుమారు 2,000 మంది పామాయిల్ రైతులకు ప్రయాణ సౌకర్యార్థం మరియు పామాయిల్ రైతులు అభివృద్ధి కొరకు నూతన పామాయిల్ ఫ్యాక్టరీ కొరకు తెలంగాణ ప్రభుత్వం మరియు ఖమ్మం జిల్లా మంత్రివర్యులు బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి దృష్టికీ తీసుకువెళ్లి పామాయిల్ ఫ్యాక్టరీ అనుమతి తీసుకువచ్చి వేంసూర్ మండలం అభివృద్ధి కీ కృషి చేస్తాము అని హామీ ఇచ్చినారు.పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం లో నూతన ఆధునికరణ పరిజ్ఞాన పరికరాలు తో నిర్మాణం చెప్పట్టటం వలన కాలుష్యం నివారించవచ్చు అని, ఖమ్మం జిల్లా మంత్రివర్యులు సలహాలు, సూచనలు తో పామాయిల్ ఫ్యాక్టరీ అనుమతి, నిర్మాణం కొరకు కృషి చేద్దాం అని వేంసూర్ మండలం రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల నాగేశ్వరరావుని స్వాగతం పలికిన పొరిక బలరాం నాయక్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధ, ( సాయి కౌశిక్ ),ఏప్రిల్ 02,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావుని స్వాగతం పలికిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పొరిక బలరాం నాయక్.

మంగళవారం ఇల్లెందు లో మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరరావుని స్వాగతం పలికిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పొరిక బలరాం నాయక్.

అనంతరం పార్లమెంట్ నియోజకవర్గ శాసనసభ్యుల తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి,మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షులు పొదెం వీరయ్య తదితరులు పాల్గొన్నారు...

# కొల్లాపూర్ ప్రజలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటా...!



- అండగా నిలిచి మీ సమస్యలను పరిష్కరిస్తా
- కొల్లాపూర్ నియోజక వర్గంలోనీ 7 వ వార్డ్ లో పర్యటించిన మంత్రి
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:కొల్లాపూర్ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు ఉన్న అన్నివేళలా అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ అన్నారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని 7 వ వార్డ్ లో మంత్రి జూపల్లి పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు 7 వ వార్డ్ కి చెందిన కృష్ణమూర్తి అనుమానాస్పదంగా మృతి చెందారు. అదే విధంగా బోయ బక్క నరసింహ అనారోగ్య సమస్యలతో మరణించారు. మంగళవారం మంత్రి జూపల్లి వారి భౌతికకాయాలకు పూలమాలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు గత కొంత కాలం క్రితం వివిధ కారణాలతో మరణించిన గువ్వలి మని,తిప్ప రాజుల శివ, ఈరమ్మ నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను మంత్రి జూపల్లి కృష్ణారావు పరామర్శించారు అనంతరం వారితో మాట్లాడుతూ ఎల్లవేళలా అండగా ఉంటానని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ పట్టణ కౌన్సిలర్ లు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గుంతకల్ మండలంలో 30 కుటుంబాలు టిడిపిలో చేరిక



సీ కే న్యూస్ 2 ఏప్రిల్ గుంతకల్ నియోజకవర్గం రిపోర్టర్( రాజు) గుంతకల్ మండలం కసాపురం లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరులు నారాయణస్వామి, శ్రీనివాసులు సమక్షంలో దాదాపు 30 కుటుంబాలు టిడిపిలో చేరాయి. నారాయణస్వామి మాట్లాడుతూ.. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని , వచ్చే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తెచ్చుకునే బాధ్యత మనందరి పైన ఉందని పేర్కొన్నారు.

# నేదురుమల్లి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరిన టిడిపి నాయకులు



సీ కే న్యూస్ :బాలాయపల్లి మండలం వెంగమాపురం గ్రామం నుండి టిడిపి నుంచి వైఎస్ఆర్సిపి లోకి వలసలు

పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి గారు వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపక్ష పార్టీల నుంచి నేతలు, కార్యకర్తలు ఆకర్షితులవుతున్నారని, వారు వైఎస్సార్సీపీలో చేరుతున్నారని వెంకటగిరి నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి,తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి చెప్పారు.

వెంకటగిరి నియోజకవర్గ బాలాయపల్లి మండలం వెంగమాపురం గ్రామ టిడిపి క్రియాశీలక నాయకులు గురవయ్య వెంకటరమణయ్య వారి అనుచరులు మంగళవారం ఆ గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఎన్ శేషమ నాయుడు, ఆ గ్రామ సర్పంచ్ వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. వీరికి నేదురుమల్లి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘనవిజయానికి కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# మాదిగలను మంద కృష్ణ మాదిగ తాకట్టు పెట్టి రాజకీయ భవంతి కట్టుకున్నాడు అని నారా చంద్రబాబు సింగన్న మాల నియోజకవర్గం లో తిరుగుతూ



సీ కే న్యూస్ తిరుపతి జిల్లా గూడూరు ప్రతినిధి:గూడూరు నియోజక వర్గం నందు నవ్యాంధ్ర %వీ=ూ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదురు రత్నం ఆధ్వర్యంలో ఈరోజు అనగా 02-04-2024 ఉదయం11:30 గంటలకు పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం నందు జరిగినది.

ఈ రోజు పత్రిక ప్రకటన ఏమనగా గత 30 సంవత్సరములుగా మాదిగలను మందాక్రిష్ణ మాదిగా తాకట్టు పెట్టి రాజకీయ భవంతి కట్టు కొన్నడు. ఇక నుంచి అలా సాగదని మార్చ్ 25 వ తారీకున మాదిగ సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దాని సారాంశం ఏమనగా ఈ మార్చ్ 30 తారీకున గుంటూరు నందు సభ నిర్వ హించాలని పిలుపు నిచ్చారు. దానిని 25 మాదిగ సంఘాల ఆధ్వర్యంలో అడ్డుకొని మందాకృష్ణ మాదిగ ను కూటమికి (తెలుగుదేశం, జనసేన, భరతీయ జనతా పాచ్చే) మద్దతు తెలియ జేసారని ఆంధ్రా నుండి తరిమికొట్టేదానికి వేలాదిగా మాదిగలు 20 శతాం గుంటూరు వెళ్ళడం జరిగింది. విషయం తెలుసుకొని మంద కృష్ణ మాదిగ తోక ముడుసుకొని సభ రద్దు చేసుకొని పారిపోయినాడు.

మొన్న నారా చంద్రబాబు శింగనమల నియోజక వర్గం తిరుగుతున్న క్రమంలో మాదిగ బిడ్డ శింగనమల వైసిపి %మీూూ% అభ్యర్థి . ఆంజనేయులును చదువు లేని వాడు. టిప్పర్ డ్రైవర్ అతను ఏమి చేయగలడు. జగన్ కు ఇలాంటి వా రుతప్ప మంచివారి దొరకరు అని నానా దుష్ప్రుషలాడినాడు. దానిని నవ్యాంధ్ర %వీ=ూ% మరియు మన %వీ=ూ ూజ, ూ, దీజ, ఎశీఅఱఅఅ్‌అవం ?% తీవ్రంగావిండిస్తున్నాము. %ూ=జూ% కి మద్దతుగా ఉంటుంది అని ఘంట పదంగాతెలియజేస్తున్నాము.

కార్యక్రమంలో ఆదూరు రత్నం - నవ్యాంధ్ర %వీ=ూ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లల శ్రీరావాసులు - మన %వీ=ూ% రాష్ట్ర అధ్యక్షులు గోవిందు శంకరయ్య - నవ్యాంధ్ర %వీ=ూ% తిరుపతి అధ్యక్షులు ఆదూరు దామోదర్ - నవ్యాంధ్ర %వీ=ూ% నెల్లూరు జిల్లా అధ్యక్షులు పోవేపల్లి రమణరావు - నవ్యాంధ్ర %వీ=ూ% తిరుపతి ఉపాధ్యక్షులు

పల్లాల సునీత మన %వీ=ూ% మహిళా అధ్యక్షరాలు

తాళ్లపాక ఏడుకొండలు - పొదలకూరు మండల అధ్యక్షులు

తాళ్లూరు పృద్వీ మన %వీ=ూ% సర్వేపల్లి యూత అధ్యక్షులు

నాగిపోగు సుందరం %వీ=ూ% ఫౌండర్

పల్లాల వెంకటేష్ మన %వీ=ూ% 30వ డివిజన్ ఇంచార్జ్

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు యువత పునరంకితం కావాలి

- పంజాల జైహింద్ గౌడ్
- నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు
- పరిటాల రవి గౌడ్
- పాపన్న యువసేన జాతీయ కన్వీనర్.





సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 02:నిజమైన స్నేహానికి ప్రతిరూపం,యువతకు ఆదర్శం, మతసామరస్యానికి ప్రతీకైన సర్థార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ను నేటి యువత ఆదర్శంగా తీసుకుని బహుజన రాజ్యాన్ని స్థాపించాలని నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్, పాపన్న యువసేన జాతీయ కన్వీనర్ పరిటాల రవి గౌడ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక భువనగిరి కోట వద్ద జరిగిన సర్థార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాపన్న గౌడ్ స్నేహితున్ని అప్పటి ఔరంగజేబు సైన్యం తీవ్రంగా కొడుతుంటే తాను వీరసైనికునిగా మారి నలుగురు ఔరంగజేబు సైనికులను హతమార్చాడని వారన్నారు.ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లి నాలుగువేల మంది యువకులను సమీకరించి పాపన్న గౌడ్ ప్రైవేటు సైన్యాన్ని తయారుచేసుకొని ఆనాటి అన్యాయాలను,అక్రమాలను ఎదిరించాడని వారన్నారు.ఒక ముస్లిం అమ్మాయి తనని ఇష్టపడుతుందని తెలుసుకొని,ఆ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకొని మతసామరస్యానికి ప్రతీకైనాడని,ఆమె సోదరుని సాయంతో భువనగిరి కోటను స్వాధీనం చేసుకుని ప్రజారంజకంగా పరిపాలించి చరిత్ర సృష్టించిచాడని,ఆ తర్వాత గోల్కొండ కోట పై దండయాత్ర చేసి విజయం సాధించిన పాపన్న గౌడ్ బహుజన రాజ్యం జెండాను గోల్కొండ కోట పై ఎగురవేసాడని వారు తెలిపారు.గత పాలకులు సర్థార్ సర్వాయి పాపన్న చరిత్రను కనుమరుగు చేసారని,ఆ చరిత్రను భవిష్యత్తు తరాలకు అందించటానికి నేటి యువత కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో భువనగిరి మాజీ కౌన్సిలర్ దేవరకొండ సత్యనారాయణ,సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్,పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బత్తుల గణేష్ గౌడ్,ప్రజా సంఘాల నాయకులు ఎర్ర శివరాజ్,గోపరాజు వెంకటేష్,మధు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుండి కనుపూరు ముత్యాలమ్మ జాతర ప్రారంభం
# ఏప్రిల్ 2నుండి 5వరకు జాతర మహోత్సవ వేడుకలు

**సీకే న్యూస్ :** కోట మండలం సిద్దవరం గ్రామంలో పుట్టినిల్లు కుమ్మరింట నుంచి తూర్పుకనుపూరులోని మెట్టినిల్లు చాకలి ఇల్లు గంగమిట్టపై తాటాకుల గుడిసెలు ఏర్పాటు
2వ తేదీ ముత్యాలమ్మ జాతర ప్రారంభం కానుంది
మంగళవారం అర్ధరాత్రి పోలేరమ్మను ప్రతిష్ఠ పోలేరమ్మ నిలుపుతారు
3వ తేదీ 18న యార గురునాథస్వామి ఉత్సవం..
4వ తేదీ అంకమ్మ దేవతల గ్రామోత్సవం, గొల్లల వేడుకలు
పగలు గురునాథస్వామి గ్రామోత్సవం, రాత్రి అమ్మణ్ణి ఉయ్యాల సేవ
4వ తేదీ సినీ పాటల కచ్చేరి
5న శుక్రవారం ఉదయం పోలేరమ్మ సాగనంపు ఉత్సవం, వేలంపాటలు నిర్వహణ.
జాతర కు 6 లక్షల మంది భక్తులు హాజరుకానున్నట్లు సమాచారం
గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, డి ఎస్పీ సూర్య నారాయణ రెడ్డి ల ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లు పూర్తి
డి ఎస్పీ ఆధ్వర్యంలో జాతర లో గట్టి పోలీస్ బందో బస్తూ ఏర్పాట్లు
300మంది పోలీసులు తో పహారా
సి సి కెమెరాలతో నిఘా ఏర్పాట్లు
108'ఫైర్, హెల్త్ క్యాంప్ లు ఏర్పాట్లు
జాతర కు 300ఆర్టీసీ బస్సులు
దేవాలయం వద్ద అమ్మ దర్శనం కొరకు క్యూ లైన్లు ఏర్పాటు
అమ్మవారి దర్శనంకు అన్నీ ఏర్పాట్లు పూర్తి:ఆలయ కార్య నిర్వహణ అధికారి నవీన్ కుమార్

తిరుపతి జిల్లా చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో మంగళవారం ముత్యాలమ్మ జాతర ప్రారంభమైంది. ఉగాదికి ముందు వచ్చే మంగళవారం2వ తేదీ నుంచి శుక్రవారం 5తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో మంగళవారం ముత్యాలమ్మ జాతర ప్రారంభమైంది. ఉగాదికి ముందు వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కోట మండలం సిద్దవరం గ్రామంలో పుట్టినిల్లు కుమ్మరింట నుంచి తూర్పుకనుపూరులోని మెట్టినిల్లు చాకలి ఇల్లు గంగమిట్టపై తాటాకుల గుడిసెలు ఏర్పాటు చేసి మంగళవారం అర్ధరాత్రి పోలేరమ్మను ప్రతిష్ఠించారు. గణాచారి పుట్టింటి నుంచి పోలేరమ్మను పంబలోళ్ల వాయిద్యాల నడుమ ఊరేగింపుగా



తీసుకొచ్చి ప్రతిష్ఠించడంతో జాతర ప్రారంభమైంది. జాతర ఏర్పాట్లను ఆర్డీవో కిరణ్ కుమార్, డి ఎస్పీ సూర్య నారాయణ రెడ్డి లు పరివేక్షణ చేశారు.ఆలయ ఈవో నవీన్ కుమార్ పర్యవేక్షించారు. గూడూరు సూర్య నారాయణ రెడ్డి రూరల్ సీఐ, ఎస్ఐ లు జాతర వద్ద ఎలాంటి ఘర్షణలు, తోపులాటలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

జాతరలో ముత్యాలమ్మతో పాటు పోలేరమ్మకు సైతం భక్తులు మొక్కులు చిల్లకూరు మండల పరిధిలోని తూర్పు కనుపూరులో నేటి నుంచి ముత్యాలమ్మ జాతర ప్రారంభం కానుంది. జాతరలో ముత్యాలమ్మతో పాటు పోలేరమ్మకు సైతం భక్తులు మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ.

జాతర ప్రస్థానం.

చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరు, ఈదలవారిపాళెం, పోసినవారిపాళెం,రావులవారిపాళెం గ్రామాలు 1918కి పూర్వం వెంకటగిరి రాజుల పాలనలో ఉండేవి. వారు సింహాద్రి రామలింగయ్యశెట్టి ద్వారా ముత్యాలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టింపజేసినట్లు స్థానికుల అభిప్రాయం. అప్పటి నుంచి వేసవి ప్రారంభంలో ఉగాదికి ముందు వచ్చే మంగళవారం నుంచి శుక్రవారం వరకు జాతర నిర్వహిస్తున్నారు. 1982 నుంచి క్రమం తప్పకుండా జాతర నిర్వహిస్తున్నారు.

ఏప్రిల్ 2 వ తేదీ జాతర ప్రారంభం మంగళవారం రాత్రి పోలేరమ్మ నిలుపు, 3న యార గురునాథస్వామి, అంకమ్మ దేవతల గ్రామోత్సవం, గొల్లల వేడుకలు, 4వ తేదీ పగలు గురునాథస్వామి గ్రామోత్సవం, రాత్రి అమ్మణ్ణి ఉయ్యాల సేవ, 5న శుక్రవారం ఉదయం పోలేరమ్మ సాగనంపు ఉత్సవం, వేలంపాటలు నిర్వహిస్తారు.

జాతకు 6లక్షల మంది భక్తులు

ముత్యాలమ్మ జాతరకు 6లక్షల మంది భక్తులు వస్తున్నట్లు అంచనా వేశారు అధికారులు, అందుకు తగ్గ ఏర్పాట్లు చేశారు అధికారులు. ఈదలవారిపాళెం, అద్దేపల్లి, పోసినవారిపాళెం, రాములవారిపాళెం గ్రామాల్లో జాతరలో పాల్గొంటారు. జాతర ఏర్పాట్లను ఆలయ ఈవో నవీన్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు.

శ్రీ శ్రీ తూర్పు కనుపూరు ముత్యాలమ్మ జాతర వేడుకలు

చిల్లకూరు మండలం లోని తూర్పు కనుపూరు లో వెలసిన శ్రీశ్రీ తూర్పు కనుపూరు ముత్యాలమ్మ జాతర నేటి నుండి ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగాఆలయ ఈవో నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల2 నుండి 5వరకు శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరు గాంచిన శ్రీ శ్రీ ముత్యాలమ్మ వేడుకలను కనులారా వీక్షించేందుకు తిరుపతి,నెల్లూరు జిల్లా ప్రజలే కాకుండా ఆంధ్ర, తెలంగాణ తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళ్ నాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి అమ్మవారి భక్తులు తరలి రానున్నారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిల్లకూరు మండలం లోని తూర్పు కనుపూరు, రావుల వారి పాలెం, కొమరా వారి పాలెం ఇతర ప్రాంతాలలో అమ్మవారిని ఊరేగిస్తారు అని చెప్పారు. స్థానిక కుమ్మరి వాళ్లు తయారుచేసిన పోలేరమ్మ విగ్రహము ను అంగరంగ వైభవంగా మేళతాళాలతో రజకులు మోసుకు వచ్చి, స్థానిక గంగ మిట్టమీద ఏర్పాటు చేయబడిన గుడిసెలో అమ్మవారు కొలువు తీర ఉన్నారని తెలిపారు. ముత్యాలమ్మ అమ్మవారిని శాఖంబరి గా అలంకరించి పూజలు చేస్తారు అని పేర్కొన్నారు. ముత్యాలమ్మ జాతర లో భాగంగా గూడూరు పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి.

**మృతుడు జుంజునూరి పెద్ద మాధవరావు.**



**సి కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** కూలి కోసం వెళ్లి కానరాని లోకానికి వెళ్లిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని తాళ్లమడలో చోటుచేసుకుంది.స్థానికులు చనిపోయిన వివరాలు ప్రకారం వేంసూర్ మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన జుంజునూరి పెద్ద మాధవరావు (48) కూలి పనుల కోసం తాళ్ల మడ గడ్డి కొనుగోలు నిమిత్తమై ట్రాక్టర్ కి లోడ్ కట్టుకొని ఆకలి సమయం కాగానే మొగలి రెస్టారెంట్లో బిర్యానీ తిని రోడ్డు ఎక్కిన నిమిషాల్లోనే సత్తుపల్లి నుంచి అశ్వరావుపేట వైపు వెళుతున్న కంటైనర్ లారీ గడ్డి ట్రాక్టర్ల ఢీకొనడంతో మాధవరావు అక్కడకక్కడే మృతి చెందాడు.సంఘటన స్థలానికి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు.
కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డీఎస్సీ పరీక్ష తేదీలు ఖరారు..

**దరఖాస్తుల గడువు జూన్ 20 వరకు పొడిగింపు...**

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 02:** తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డీఎస్సీ 2024 పరీక్షకు దరఖాస్తుల గడువును విద్యాశాఖ పొడిగించింది.ఇవాళితో గడువు ముగియగా..దరఖాస్తుల గడువు జూన్ 20 వరకు పొడిగించింది. దీంతో అభ్యర్థులు రూ.1000 చొప్పున దరఖాస్తు రుసుం చెల్లించి జూన్ 20 రాత్రి 11.50గంటల వరకు ఆన్లైన్లో అప్లికేషన్ సమర్పించుకోవచ్చు. అలాగే.. డీఎస్సీ పరీక్ష తేదీలనూ అధికారులు ఖరారు చేశారు.జులై 17 నుంచి 31 వరకు ఆన్లైన్ పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించింది.

# పోలింగ్ విధులను పకడ్బందీగా నిర్వహించాలి....

## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హనుమంతు కే.జెండగే





**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 02 :** పూర్తి అవగాహనతో పోలింగ్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు.మంగళవారం నాడు భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధానం,ఈవీఎం యంత్రాల పనితీరుపై జరిగిన రెండవ రోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ..ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి మెటీరియల్ మీకు అందించడం జరిగిందని, పోలింగ్ రోజు నిర్వహించే విధులు,ఇవిఎం యంత్రాల పట్ల పూర్తి అవగాహన పొందాలని,ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం,మాక్ పోలింగ్ పై అవగాహన పొందాలని, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని,మొత్తం పోలింగ్ సామాగ్రిని పొందాలని,ఫారములు,కవర్స్, మెటీరియల్స్,మాక్ పోల్ సర్టిఫికెట్ ఇచ్చే విధానంపై, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు,క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై, పోల్ జరిగే సందర్భంలో కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్, బ్యాలెట్ యూనిట్లలో ట్రబుల్ షూట్స్ పై అవగాహన పొందాలని, నిబంధనల ప్రకారం మాక్ పోల్ నిర్వహించాలని,నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పోలింగ్ స్టేషన్ ప్రాంతం,ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ప్రదర్శించాలని, పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు,ఛాలెంజ్ ఓటు,టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు.ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు.జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్స్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, కలెక్టరేట్ ఏ.ఓ. జగన్మోహన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా మంత్రివర్యులను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నర్సాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాసు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు మంత్రితో గ్రామ అభివృద్ధి గురించి చర్చించినారు.

# టీజేయు ఆధ్వర్యంలో వైష్ణవి కళాశాల ప్రిన్సిపల్ మల్లేశం జన్మదిన వేడుకలు



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ పరిధిలోని కిసాన్ నగర్ లో శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం జన్మదిన సందర్భంగా మంగళవారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ రఫీ,జిల్లా కోశాధికారి బైరపాక సీరిల్,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విధాన పరిషత్ పారిశుద్ధ్య కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలి.

- ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు, పేషంట్ కేర్ , సెక్యూరిటీ సిబ్బందికి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం ఏరియా హాస్పిటల్ ను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణతో కలిసి ఆయన సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన పారిశుద్ధ కార్మికులతో మాట్లాడారు. నెలకు 12 వేల రూపాయలు చెల్లించాల్సి ఉన్న కేవలం 10,500 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నట్లు ఆయన దృష్టికి వచ్చిందని ఆ తెలిపారు. జీతం కూడా 6 నెలల నుండి కాంట్రాక్టర్ చెల్లించడం లేదని తేలిందన్నారు. వాస్తవానికి రాష్ట్రంలోని ఏ ఏరియా హాస్పిటల్ లో పనిచేసే పారిశుద్ధ కార్మికుల కైనా 15 వేల రూపాయల వేతనం ఇవ్వాలని అందులో పీఎఫ్ ఈఎస్ఐ కటింగ్స్ 3000 పోగా మిగిలిన 12090 రూపాయలు జీతాన్ని చేతికి ఇవ్వాల్సి ఉందన్నారు. కానీ కాంట్రాక్టర్ చేతివాటం చూపించి సత్తుపల్లి లో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు 10500 ఇవ్వటం బాధాకరం అన్నారు త్వరలో వీరి సమస్యలపై ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. పారిశుద్ధ్య కార్మికుల జీతం చాలా తక్కువగా ఉంటుందని వాస్తవానికి కాంట్రాక్ట్ అండ్ ఎబాల్షన్ యాక్ట్ 1970 ప్రకారం రెగ్యులర్ ఉద్యోగుల శాలరీలో బేసిక్ ను కాంట్రాక్టు ఎంప్లాయిస్ కు అన్వయించాలని కానీ ఇక్కడ ఇష్టారీతిన జీతాన్ని నిర్ణయించడం జరిగిందన్నారు. తద్వారా నెలకు 25వేల రూపాయలు రావలసిన వాళ్లు కేవలం 15 వేల రూపాయల మాత్రమే పొందుతున్నారని, సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ లో అదికూడా ఇవ్వకపోవడం దారణమన్నారు. గత రెండు సంవత్సరాల నుండి పిఎఫ్ డబ్బులు కూడా చెల్లించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే మేల్కొని వీరికి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యంతో పాటు రావలసిన జీతాన్ని కూడా వెంటనే మంజూరు చేయించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షు నిమ్మటూరి రామకృష్ణ , జిల్లా సమితి సభ్యులు తడికమల్ల యోబు, దామాల దయాకర్, వర్కర్లు యశోద, శ్రీనివాస్, రవి, కుమారి, మరియమ్మ, వెంకటరమణ, పద్మ , కాశీం బి , కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి...

- సర్వాయి పాపన్న మోకుదెబ్బ జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్



**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 02:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో బహుజన వీరుడు తెలంగాణ తొలి అమరుడు శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి సందర్భంగా సర్వాయి పాపన్న మోకుదెబ్బ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాలను కూడగట్టుకుని 32 కోటలను జయించిన ఘనుడు సర్వాయి పాపన్న అని అన్నారు. అయన ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బహుజనులు అంతా ఒకటే బహుజన రాజ్యాధికారం దిశగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దూడల సాగర్ గౌడ్, ఆరె పాండుగౌడ్, మిట్టపల్లి పండు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ బాధితులకు అందుబాటులోకి మెరుగైన సేవలు.

● సైబర్ వారియర్స్ కు ఫోన్లు,సిమ్ కార్డులను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 02,**
జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు సైబర్ నేరాల కట్టడికి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ నేరాల పట్ల ప్రత్యేక శిక్షణను పొంది సైబర్ వారియర్స్ గా నియమింప బడిన సిబ్బందికి ఫోన్లు మరియు సిమ్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్కు ఒక్కో సైబర్ వారియర్ చొప్పున 28 మందిని నియమించడం జరిగిందని తెలియజేశారు.సైబర్ వారియర్స్ గా శిక్షణ పొంది పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఉంటుందని తెలియజేసారు.సైబర్ నేరాల బారిన పడిన ప్రజలు వెంటనే 1930 కి కాల్ చేయడం గానీ, ఎన్.సి.ఆర్.పి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడం గానీ చేయాలన్నారు. బాధితులు ఫిర్యాదులను నమోదు చేసుకుంటేనే గుర్తించడం సులువవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకే సైబర్ వారియర్స్ ను పోలీస్ శాఖ తరపున ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించడం జరిగిందని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడిన ఫిర్యాదు చేసిన బాధితుడికి సంబంధిత పోలీస్ స్టేషన్లో నియమింప బడిన సైబర్ వారియర్ ద్వారా తమ అప్లికేషన్ స్టేటస్ ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని తెలియజేసారు. కావున జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించు కోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ క్రైమ్స్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ జితేందర్,సైబర్ సెల్ సభ్యుడు శ్రావణ్ మరియు సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు బోర్ వెల్స్, నీటి కుంటలు ద్వారా నీటి కొరత లేకుండా చూసుకోవాలి..

● ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 02,**
ఏజెన్సీ ఏరియాలో వ్యవసాయంపై ఆధారపడి జీవనాధారం సాగిస్తున్న గిరిజన రైతులకు ఐటిడిఏ ద్వారా బోర్ వెల్స్ మరియు నీటి కుంటలు ఏర్పాటు చేసి పంటలు పండించు కోవడానికి సంవత్సరం కాలం పాటు నీటి కొరత లేకుండా చర్యలు చేపడుతున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.
మంగళవారం నాడు ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్లు యువరాజ్ మరమ్మట్ మరియు మయాంక్ సింగ్ యూనిట్ ఆఫీసర్లతో కలిసి భారత రూరల్ లెవెల్ వుడ్స్ ఫౌండేషన్ ఢిల్లీ వారు గిరిజన రైతులకు అభివృద్ధిలోకి తేవడానికి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సు వారు తిలకించారు. అనంతరం భారత రూరల్ లెవెల్ వుడ్స్ ఫౌండేషన్ సీఈవో మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో నివసిస్తున్న గిరిజన రైతుల జీవితాలలో వెలుగు నింపడానికి మరియు వారిలో మార్పు తీసుకురావడం కొరకు అలాగే గిరిజనులకు స్థిరమైన వ్యవసాయంలో అభివృద్ధి సాధించడం కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రత్యేక ప్రణాళిక తయారుచేసి గిరిజన గ్రామాలలో పర్యటించి గిరిజన రైతుల యొక్క జీవనాధారం ఎలా ఉన్నది తెలుసుకొని వారు పండించే పంటలకు నీటి సమస్య లేకుండా చూడడానికి ప్రత్యేకంగా ఒక ఐదు గ్రామ పంచాయతీలను సర్వే చేసి నీటి కుంటలు మరియు అవసరమైన చోట బోర్వెల్స్ నిర్మాణం చేపట్టి గిరిజన రైతులకు భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా చేయడానికి కృషి చేస్తామని అందుకు తప్పనిసరిగా ఐటిడిఎ అధికారుల సహకారం తప్పనిసరిగా ఉండాలని అన్నారు.
ప్రస్తుతం గిరిజన రైతులు పంటలు పండించు కోవడానికి గిరి వికాసం ద్వారా గిరిజన గ్రామాలలో 750 బోర్లు సబ్సిడీతో ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యంగా గిరిజన రైతులకు సంవత్సరం పాటు నీరు నిలువ ఉంచుకోవడానికి నీటి కుంటలు ఏర్పాటు కొరకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని వారికి తెలుపుతూ గిరిజనుల వ్యవసాయం అభివృద్ధి కొరకు మీరు సహకరించడం చాలా అభినందనీ యమని తప్పనిసరిగా మా యొక్క సహకారం ఉంటుందని ఆయన వారికి తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, వ్యవసాయ అధికారి భాస్కరన్ మరియు వివిధ శాఖల యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పూరీల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలోని ధరావత్ పోతా నాయక్ కు చెందిన పూరీల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్గమైంది. సమాచారం అందుకున్న సత్తుపల్లి ఫైర్ స్టేషన్ సిబ్బంది ఫైర్ ఇంజన్ తో అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాదంలో సుమారు రూ.60వేల ఆస్తినష్టం చోటు చేసుకోగా సుమారు రూ.2 లక్షల అస్తి నష్టాన్ని కాపాడినట్లు ఫైర్ ఆఫీసర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ ప్రమాదాన్ని అదుపు చేసిన వారిలో ఫైర్ ఆఫీసర్ సిబ్బంది ఎం.వెంకటేశ్వర్లు, వై.వీరభద్రం, వి.వెంకటేశ్వరరావు, డి రాజేందర్ ఉన్నారు. అగ్ని ప్రమాదంలో ఆధార్, రేషన్, పెన్షన్ కార్డులు, గ్యాస్ బుక్, ల్యాండ్ రికార్డులు దగ్ధమవ్వగా రూ.10వేల నగదు దగ్గమైనట్లు బాధితులు తెలిపారు.

# గిరి వికాసం ద్వారా 100% సబ్సిడీతో బోరు మోటార్లు.

● ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 02,**
సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా ఏజెన్సీ ఏరియాలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు మరియు గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు నిరు పేదలైన గిరిజనులు అటవీ ఫలాలు సేకరించుకొని జీవించడానికి మరియు ఐటీడీఏ ద్వారా పలు సంక్షేమ పథకాలు గిరిజనుల కొరకు అందజేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు.
మంగళవారం నాడు ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్లు యువరాజ్ మర్మట్ ,మాయాక్ సింగ్ మరియు ఐటీడీఏ యూనిట్ ఆఫీసర్లతో ఐటీడీఏ ద్వారా గిరిజనులకు ప్రవేశ పెడుతున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. ముఖ్యంగా గిరిజనులకు మరియు గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు విద్యా, వైద్యం గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, రోడ్డు సౌకర్యం, కరెంటు సౌకర్యం, మరియు నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించు కోవడానికి వృత్తి శిక్షణలు అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు, గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలల్లో ని విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టి కార మైన ఆహారంతో పాటు వారి యొక్క ఆరోగ్య స్థితి గతులను ఎప్పటికప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, అలాగే కిన్నెరసాని కచేనపల్లిలో క్రీడా పాఠశాలల్లో వివిధ క్రీడలపై విద్యార్థిని విద్యార్థులకు నేర్పించి నేషనల్ స్థాయిలో పథకాలు సాధించే విధంగా కృషి చేస్తున్నట్లు, అలాగే పై చదువులు చదవడానికి వెసులుబాటు కల్పించడం జరుగుతుందని ,గిరిజన రైతుల పట్టా భూములకు ఆర్ వై ఎఫ్ ఆర్ ద్వారా హక్కులు కల్పించడం జరుగుతుందని, గిరి వికాసం ద్వారా 100% సబ్సిడీతో బోరు మోటార్లు మరియు కొండ రెడ్ల కుటుంబాలకు అత్యధి ప్రాధాన్యత ఇస్తూ వారి జీవనోపాధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.
అనంతరం ఐటిడిఏ లో పనిచేస్తున్న యూనిట్ అధికారులు వారి వారి శాఖల ద్వారా గిరిజనులకు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి శాఖల వారీగా వివరించారు.
ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,పరిపాలన అధికారి భీము,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ ఓ సురేష్ బాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ ,డి ఎం జిసిసి విజయ్ కుమార్ ,డిటిఆర్వైఎఫ్ఆర్ శ్రీనివాస్ ,ఏ సి ఎం ఓ రమణయ్య, ఎఫ్ డి ఓ అశోక్ కుమార్, ఏడీ అగ్రి కల్చర్ భాస్కరన్ ,ఏపీవో పవర్ మునీర్ పాషా, ఆర్ సి ఓ గురుకులం వెంకటేశ్వర ప్రసాద్, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రంలో ఫెయిల్ కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవల్లి.

● ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 02,** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహా ల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు గణిత శాస్త్రంలో ఫెయిల్ కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారికి సులభ పద్ధతిలో అర్థమయ్యేలా సంబంధిత లెక్కలకు సంబంధించిన సూత్రాలు తెలియజేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ వేదిక్ మాథ్స్ ఉపాధ్యాయులకు సూచించారు.
మంగళవారం నాడు ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో వేదిక్ గణితం బోధిస్తున్న ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ముఖ్యంగా ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రం బోధించేటప్పుడు వారికి సులుభమైన పద్ధతిలో అర్థమయ్యే విధంగా కూడికలు, తీసివేతలు, గుణ కారాలు, బాగాహారాలు గురించి తెలియజేయడమే కాక ముఖ్యంగా టేబుల్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. గణిత శాస్త్రం అంటే పిల్లలు భయపడకుండా చూడాలని, ప్రస్తుతం బేసిక్స్ పై ఏ పిల్లలైతే వెనుకబడి ఉన్నారో వారికి ఈ యొక్క వేదిక్ గణితం ద్వారా భయాన్ని పోగొట్టాలని, అందుకు ఆశ్రమపాఠశాలలోని సహచర ఉపాధ్యాయుల సహకారం కూడా తీసుకోవాలని, ఏ పిల్లలైతే గణితంలో వెనుకబడి ఉన్నారో వారిని గుర్తించి వేదిక్ గణితం ఉపాధ్యాయులు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.
అనంతరం వేదిక్ గణితం డైరెక్టర్ మురా హరి మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు గత సంవత్సరం 60 పాఠశాలల్లో 12 మంది వేదిక్ గణితం ఉపాధ్యాయులు మరియు ఇద్దరు మానిటరింగ్ చేసుకుంటూ 16 వారాలపాటు 12000 మందికి గణిత శాస్త్రంలోని ముఖ్యమైన అంశాలు అనగా గుణకారాలు బాగాహారాలు కూడికలు తీసివేతల గురించి పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించి వారు గణిత శాస్త్రం అంటే భయపడకుండా సులభ పద్ధతిలో నేర్చుకునేలా వారికి బోధించడం జరిగిందని చాలామంది విద్యార్థులలో భయం అనేది పోయి లెక్కల టెస్టులు పెట్టగా 100 శాతం మంది పిల్లలు పరీక్షలు బాగా రాశారని ఆయన పిఓ తెలిపారు. అనంతరం గిరిజన విద్యార్థిని విద్యార్థులకు వేదిక్ గణితం పై బోధిస్తున్న వీడియోను తిలకించారు.
ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ,డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక బసవలింగేశ్వర ఆలయంలో అన్నపుజా కార్యక్రమం....





● భక్తులకు ప్రసాద వితరణ... ● ముఖ్య అతిథులకు ఘన సత్కరం...

**సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 02:**యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలోని కైలాసపురం శ్రీ రేణుక బసవలింగేశ్వర ఆలయంలో అన్నపుజా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం 7 రోజులపాటు 14 పుణ్య క్షేత్రాలు తిరిగి తీసుకువచ్చిన ప్రసాదాన్ని అర్చకులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్యవైశ్య సంఘం రాజపేట మండల అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్త,హెచ్ఎంటీవీ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి గుండు మహేందర్ హాజరయ్యారు.ప్రసాద పంపిణీ అనంతరం వచ్చిన అతిథులను సత్కరించి ఆశీర్వదచనం అందచేసారు వంగపల్లి అంజయ్య స్వామి.ఈ కార్యక్రమంలో ఎస్ ఎన్ ఛానల్ ఎండి చామ శ్రీధర్ దంపతులు, మల్లిగారి శ్రీనివాస్ దంపతులు, ప్రొద్దుటూరు రమేష్,జైన శ్రీనివాస్ దంపతులు,సిద్ది శ్రీనివాస్,పల్లెర్ల సంతు,ప్రభాకర్, ఆలేరు వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రాల రవి,ఆర్యవైశ్య నాయకులు లెంకలపల్లి శ్రీనివాస్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య టెక్నో స్కూల్ లో ఒలంపియాడ్ అవార్డుల ప్రదానోత్సవం.




**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**స్థానిక గుడిపాడు రోడ్డు లోని చైతన్య టెక్నో స్కూల్, సత్తుపల్లి నందు ప్రఖ్యాత. ఐ.ఎన్.టి.యస్. ఓ. వారు నిర్వహించిన గణిత, సైన్స్, ఇంగ్లీష్, జీ.కె, అర్థమెటిక్ ఒలంపియాడ్ లలో రెండవ దశ పరీక్షలలో రాష్ట్రస్థాయి 2వ, 4వ, 5వ ర్యాంకులను సాధించిన విద్యార్థులకు, మరియు పరీక్షలకు హాజరైన 90 మంది విద్యార్థులలో ప్రత్యేక బహుమతులు, గోల్ట్ మెడల్స్ పొందిన 60 మంది విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ జె. యోగేశ్వర్ సింగ్ , కిష్టారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ . యం. నర్సింహారావు మరియు విద్యా భారతి, నవభారత్ విద్యాసంస్థల ఛైర్మన్ గాదె నర్సింహారెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథి యోగేశ్వర్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ చిరు ప్రాయంలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకు కృషి చేయాలని కోరారు. నర్సింహారావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే జాతీయస్థాయి పరీక్షలలో పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. గాదె. నర్సింహా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల మరియు తమ లక్ష్యాల పట్ల ఇష్టంతో కష్టపడాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ . మురళీకృష్ణ, డైరక్టర్లు సుజాత, . రాకేష్, . రవికుమార్, . యేసుబాబు, . ఉష, . రాధ, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు, గ్రూప్ మహిళలకు చేయూత.

● ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్లు మాయాంక్ సింగ్, యువరాజ్ మర్మట్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 02,**
నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులకు మరియు గ్రూప్ మహిళలకు చేయూత అందించడం, గిరిజన సాంప్రదాయ ఆచార వ్యవహారాలకు సంబంధించిన పాతకాలపు పరికరాలు, గురుకుల పాఠశాలల్లో విద్యార్థి నిల యొక్క క్రమశిక్షణ మాకు చాలా ఆనందం కలిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లా శిక్షణ కలెక్టర్లు మాయాంక్ సింగ్, యువరాజ్ మర్మట్ లు అన్నారు.
మంగళవారం నాడు భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్న వై టి సి, న్యాప్కిన్ తయారీ కేంద్రం గిరిజన మ్యూజియం, మరియు జిసిసి లోని సబ్బులు, షాంపూలు,తయారీ కేంద్రం గురుకుల పాఠశాలను వారు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు వైటిసి ద్వారా వివిధ రకాల శిక్షణలు ఇచ్చి ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవనోపాధికి కృషి చేయడం చాలా సంతోషమని, అలాగే 60 శాతం సబ్సిడీ 30% బ్యాంకు లోను 10 శాతం మహిళల కంట్రి బ్యూషన్తో న్యాపీకిన్ తయారు మరియు జిసిసి ద్వారా సబ్బులు షాంపూలు సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు తయారుచేసి, గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలకు సరఫరా చేసి ఆర్థిక అభివృద్ధి పొందడం ద్వారా వారు జీవించడానికి మంచి వెసులుబాటు కల్పించడం జరిగిందని ,ఈ యొక్క ఆలోచన వలన మహిళలు ఖాళీగా ఉండకుండా వారి సంపాదనను వారే సంపాదించుకొని ముందడుగు వేయడానికి వీలు కలుగుతుందని అన్నారు. అలాగే గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు, కనుమరుగు అయి పోకుండా నేటి తరానికి తెలియజేయడానికి గిరిజన మ్యూజియంలో పాతతరం వస్తువుల సేకరణ ప్రదర్శన చాలా బాగుగా ఉందని అన్నారు. అనంతరం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను సందర్శించి గిరిజన విద్యార్థి నిలతో పాఠశాల ద్వారా అందుతున్న విద్యా మరియు వసతి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకుని, విద్యార్థినిలు బాగా చదివి వృద్ధిలోకి రావాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా చేపడుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు మరియు పాఠశాల విద్య, నిరుద్యోగ యువతీ యువకులకు కల్పిస్తున్న శిక్షణలు, మరియు మహిళలకు అందిస్తున్న ఆర్థిక చేకూర్పు గిరిజన రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు గురించి తెలుసుకోవడం మాకు చాలా ఆనందం కలిగిందని వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఎంజిసిసి విజయ్ కుమార్, ఎడి అగ్రికల్చర్ భాస్కరన్, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, జేడియం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి చెట్లపై విష ప్రయోగం చేసిన వారిని శిక్షించాలి....

# రైతుకు న్యాయం జరగాలి...!







**సీ కే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** పెంట్లవెల్లి మండల పరిధిలోని ఉన్న గోపాలాపురం గ్రామ శివారులోని సర్వేనెంబర్ 177 లో సులిగిరి రాములమ్మ భర్త సులిగిరి లక్ష్మయ్య లకు మొదటినుంచి అనగా చిన్నప్పటినుంచే రెండెకరాల పొలం ఉందనీ సమాచారం ప్రస్తుతం ఆయన ఆ సర్వే నెంబర్లలో గత కొన్ని సంవత్సరాలుగా అందులో మామిడి తోట పెట్టి పొలం సాగు చేస్తున్నాడు . దాదాపుగా మామిడి చెట్లు 200 వరకు ఉన్నాయి. విషయానికొచ్చినట్లైతే....గత వారం రోజుల కింద ఆయన మామిడి తోట పై కొంతమంది వ్యక్తులు విష స్ప్రే మందు (అనగా గడ్డి మందు స్ప్రే) చెట్లపై ప్రయోగించారని ప్రస్తుతం 30 నుంచి 40 చెట్ల మధ్య మామిడి చెట్లు ఎండిపోయి చనిపోయాయని రైతు లక్ష్మయ్య మంగళవారం స్థానిక విలేకరుల ముందు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

**రైతు లక్ష్మయ్య ను పూర్తి వివరణ కోరగా....**

గత వారం రోజుల కింద కొంతమంది వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో నా పొలంలో ఉన్న మామిడి చెట్లపై విష ప్రయోగం చేశారనీ వాళ్లను నేను గుర్తుపట్టానని , రైతు లక్ష్మయ్య తెలిపారు . ఆ సమయంలో నేను ఎందుకు అక్కడికి వెళ్లాను అంటే అర్ధరాత్రి సమయంలో పశువులు తోటలో మామిడి చెట్లు తింటాయని మొదలైన జంతువులు వస్తాయని చెట్లను పాడు చేస్తాయని ,ప్రతిరోజు తోట చుట్టూ, నాకు మెలకువ వచ్చినప్పుడు వచ్చి వెళతానని , రైతు లక్ష్మయ్య తెలిపారు ఆరోజు కొంతమంది వ్యక్తులు వచ్చి చెట్లపై విష ప్రయోగం చేశారని (అనగా గడ్డి మందు చెట్లపై స్ప్రే చేశారని) రైతు లక్ష్మయ్య ఆవేదనతో రోదిస్తూ మంగళవారం స్థానిక

- మామిడి చెట్లపై విష ప్రయోగం చేసిన దుండగులను శిక్షించండి
- సుమారు 40 చెట్లు ఎండిపోయి ఉన్నాయి
- స్థానిక పోలీసులు తక్షణమే చర్య తీసుకోండి
- స్థానిక విలేకరులకు ఎండిపోయిన చెట్లను చూయిస్తున్న రైతు లక్ష్మయ్య

విలేకరుల సమావేశంలో ఏడుస్తూ నాకు తగిన న్యాయం జరగాలని స్థానిక విలేకరులకు మొర పెట్టుకోవడం జరిగింది. ఇప్పటికీ స్థానిక పోలీస్ స్టేషన్లో నాకు జరిగిన ఈ అన్యాయంపై న్యాయం జరగాలని దరఖాస్తు కూడా ఇవ్వడం జరిగింది ఇప్పటికైనా స్థానిక పోలీస్ లు నాపై దయ ఉంచి నాకు తగిన న్యాయం చేస్తారని నాకు ఈ పరిస్థితి తీసుకొచ్చిన దుండగులను పట్టుకొని తగిన శిక్షలు విధిస్తారని కోరుతున్నాననీ ఆయన స్థానిక విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు

## గురుకుల కొలువు సాధించిన రాజ్యలక్ష్మి ని సన్మానించిన బీజేపీ నాయకులు



**ఖమ్మం / తల్లాడ మార్చి 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

ఇటీవల గురుకుల పాఠశాలలో కొలువుల కు ఎన్నికైన అన్నారుగూడెం వాసులైన నీలం కృష్ణయ్య నారాయణమ్మదంపతుల కుమార్తె నీలం రాజ్యలక్ష్మి గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలుగా కొలువు పొందిన సందర్భంలో వారి గృహము నందు మంగళవారం భారతీయ జనతా పార్టీ నాయకులు అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు మండల ప్రధాన కార్యదర్శి గాద కృష్ణారావు మండల యువమోర్చానాయకులు ఎల్లంకి సుధాకర్ జనసేన నాయకులు సంగీతం సాయి చందు తదితరులు పాల్గొన్నారు

## మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజును మర్యాదపూర్వకంగా కలసిన చేగుంట కాంగ్రెస్ నాయకులు



**చేగుంట. ఏప్రిల్ 02. ( సి కే న్యూస్ )** మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్ ఎండీ మొజమిల్ ఓ బి సి మండల అధ్యక్షుడు అన్నం ఆంజనేయులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు ధన్ సింగ్ నాయక్ పాల్గొన్నారు

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతి.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని బహుజన ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. 314వ వర్ధంతి ఘనంగా నిర్వహించినారు.

గౌడ సంఘం అధ్యక్షులు కొండూరు అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో. సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. గౌడ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మరియు ధర్మ బిక్షం గౌడ్ విగ్రహాలను మండల కేంద్రంలో గౌడ సంఘం సభ్యుల పెద్దల సహకారం తీసుకొని ఏర్పాటు చేస్తామని మీడియాతో మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు పబ్బు ఉపేందర్ గౌడ్ బత్తిని లింగయ్య గౌడ్ కొండూరు వెంకటేశం గౌడ్ బందారపు లింగస్వామి గౌడ్ కార్యదర్శి పబ్బు స్వామి గౌడ్ ఉపాధ్యక్షులు బత్తిని దేవేందర్ గౌడ్ డైరెక్టర్లు మునుకుంట్ల ధనంజయ గౌడ్ పబ్బు వెంకటరమణ గౌడ్ బత్తిని పెద్ద సత్తయ్య గౌడ్ చిన్న సత్తయ్య గౌడ్ కొండూరు భాస్కర్ గౌడ్ బత్తిని సైదులు గౌడ్, కొండూరు సాయి గౌడ్ పబ్బు మల్లేశం గౌడ్ పబ్బు లక్ష్మయ్య గౌడ్ కాసుల వెంకన్న గౌడ్ పబ్బు సెట్టయ్య గౌడ్ బత్తిని రవీందర్ గౌడ్ కొండూరు సత్తయ్య గౌడ్ పలుసం భాను గౌడ్ పలుసం రాజు గౌడ్ కాసుల పెద్దులు గౌడ్ రాగిరి మల్లేశం గౌడ్ వీరమల్ల బాలేశ్వర్ గౌడ్ మునుకుంట్ల ఎల్లయ్య గౌడ్ పబ్బు ఎల్లయ్య గౌడ్ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ యేసుక్రీస్తు మార్గాలను అనుసరించాలి...





- వినోబా నగర్ రాజ్యసవార్త పండగల్లో పాస్టర్లు పరంజ్యోతి, అజయ్ బాబు..

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 2 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )** మానవాళి మనుగడ కోసమే యేసుక్రీస్తు ఈ లోకానికి సజీవుడై వచ్చాడని, ప్రతిఒక్కరూ ఆయన చూపిన ప్రేమ, శాంతి, దయా, కరుణ మార్గంలో నడవాలని పాస్టర్లు ఎం పరంజ్యోతి, ఎం అజయ్ బాబు సూచించారు. సోమవారం రాత్రి జూలూరుపాడు మండలం వినోభా నగర్ గ్రామంలో సృష్టికర్త యేసుక్రీస్తు రాజ్యసవార్త పండుగలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మూడురోజుల పాటు జరిగే పండగల్లో తొలిరోజు జరిగిన ఆరాధనలో వారు మాట్లాడుతూ సమాజ హితం కోసం మనం కూడా మారుమనసు కలిగి ఉండాలని సూచించారు. పాపాల నుండి విముక్తి పొందాలంటే మారుమనస్సు కలిగి ఉండాలన్నారు. యేసుక్రీస్తు సూచించిన ఆజ్ఞల ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. తొలిరోజు పండుగకు క్రైస్తవ సోదరులు భారీగా హాజరయ్యారు. అంతే కాకుండా మంగళవారం, బుధవారం కూడా పండుగలు నిర్వహించడం జరుగుతుందని, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సికిల్ సెల్ ఎనిమియాతో బాధపడుతున్న బాబుకి ఆర్థిక సహాయం.

**మానవత్వాన్ని చాటుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు చారుగుళ్ళ. శ్రీనివాస్**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 02,** భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో నివాసం ఉంటున్న తొమ్మిది సంవత్సరాల వయసుగల బాబు ఎం తనుష్ సికిల్ సెల్ అనీమియా వ్యాధితో బాధ పడుతూన్నాడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన ఈ బాబు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఖమ్మం లోని ఒక హాస్పిటల్ కి వెళ్లి రక్తం ఎక్కించుకొని వైద్యం చేయించు కుంటున్నాడు. ఈ బాబుకి ప్రతినెల వైద్యానికి సంబంధించిన మందులు మూడు వేల రూపాయలు ఖర్చు అవుతుంది. అద్దె ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్న కుటుంబానికి బాబుకి వైద్యం చేయించే ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్నాడు.

ఈరోజు బాబు వైద్యానికి సంబంధించిన మందుల కోసం సహాయం అందించాలని భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ ఎస్ మధు ప్రసాద్ ని సంప్రదించగా , వెంటనే ఎస్ ఐ మధు ప్రసాద్ ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు చారుగుళ్ళ శ్రీనివాసరావుని సహాయం అందించాలని కోరగా వెంటనే స్పందించి బాబు మందుల కోసం మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ శ్రీనివాస్ ని ఆపదలో ఉన్న వారికి మీ వంతు సహాయం అందించండి అని ఎప్పుడు అడిగినా కూడా నేనున్నానంటూ ముందుకు వచ్చి సహాయం అందిస్తున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. చారుగుల్ల శ్రీనివాస్ అందించిన ఆర్థిక సహాయాన్ని మదర్ తెరిసా ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల. మురళి ద్వారా బాబుకు అందజేశారు.

## ఆ పార్క్ ను పడగొడతం మాజీ మంత్రి పాలిటి

**సి కె న్యూస్ చీరాల రిపోర్టర్:** చీరాల లో కుందేరును ఆక్రమించుకొని నిర్మించిన పిల్లల పార్కును తాము పడగొడతామని మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు మంగళవారం ప్రకటించారు. ముందుగా ఆయన ఈ విషయమై డ్రైనేజీ ఈ.ఈ మురళీకృష్ణ ను వివరణ కోరగా అసలు ఆ స్థలం తమది కాదని,అది పంచాయతీరాజ్ ధని బదులు ఇవ్వడంతో పాలేటి శివాలెత్తారు.మురుగు కాలువ మీ శాఖ కిందకు రాధా అంటూ ఆయన నిలదీశారు.తానేమీ చేయలేనని ఈ.ఈ చెప్పడంతో తామే ఆ పార్కును పడగొడతామని పాలేటి చెప్పారు.



## మాలోత్ కవితని కలిసి స్థానిక పరిస్థితులపై చర్చించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 02,** మాలోత్ కవితని కలిసి స్థానిక పరిస్థితులపై చర్చించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ. ఆకోజు సునీల్ కుమార్ .కోలా రాజులు పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమంలో.కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రైతాంగానికి ఇచ్చినటు వంటి మాట నిలబెట్టుకోవాలని ఎండిపోయిన ప్రతి ఎకరాకు 25 వేలు నష్టపరిహారం చెల్లించాలని జరిగిన కార్యక్రమంలో మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు తో మానే రామకృష్ణ సునీల్ కోలా రాజు. తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కనకదుర్గ అమ్మవారి జాతరకు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలతకి ఆహ్వానం పత్రం అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 02,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామంలో మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలతని మంగళవారం నాడు శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవాలయ సేవాసమితి వారు మర్యాద పూర్వకంగా కలిసి సారపాక సాకేతపురి గాంధీనగర్ ఏరియా లో ఈనెల 8వ తేదీ నుండి 10 తేదీ వరకు మూడు రోజుల పాటు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది మహోత్సవాల సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి చతుర్ధ 4వ మహోత్సవాలు జరగనున్న నేపథ్యంలో రావాలంటూ వారికి ఆహ్వాన పత్రికను శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ దేవాలయ సేవా సమితి వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వెల్ది శివసాయి కుమార్ శర్మ , ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి సిలివేరు వీరాంజనేయులు, కార్యవర్గ సభ్యులు భూక్య రమేష్, సత్య సాయి మరియు ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు...

## ముద్దాపురం గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ పండుగ బోనాలు.




**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 1.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామంలో. ఘనంగా ఎల్లమ్మ పండుగను. మీసాల ముత్యాలు ఆధ్వర్యంలో పెద్ద మేతరి మంద రాములు సౌజన్యంతో వైభవంగా సింధు కళాకారుల జాంబవంతుని కథ వైభవంగా నిర్వహించినారు. అమ్మవారికి బోనాలు భక్తిశ్రద్ధలతో సమర్పించినారు. ఈ కార్యక్రమంలో చిన్న మేతరి ధర్మయ్య మీసాల ధర్మయ్య మీసాల నరసింహ మీసాల ముత్యాలు మంద కృష్ణయ్య మంద ముత్యాలు కుల బాంధవులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నామా గెలుపే లక్ష్యంగా కసిగా పని చేద్దాం - మెచ్చా



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 02,** అశ్వారావుపేట (నియోజకవర్గం), ములకలపల్లి (మండలం), జగన్నాధపురం కోట మైసమ్మ తల్లి గుడి వద్ద అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన ములకలపల్లి మండల స్థాయి బి ఆర్ ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు , ఖమ్మం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధు,రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర గారు, సత్తుపలి మాజీ బి ఆర్ ఎస్ సండ్ర వెంకట వీరయ్య ,హాజరైనారు.అలాగే స్థానికంగా జడ్పిటిసి సున్నం నాగమణి ,వగ్గేల పూజ , అన్నపురెడ్డి పల్లి జడ్పిటిసి లావణ్య భారత్ , ఎంపీపీలు,నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి, మద్యం అమ్మకాల పై పోలీస్ శాఖ నిఘా పెంచాలి..

- మద్యం బెల్టు షాపులను వెంటనే మూసేయాలి.
- యువత సన్మార్గంలో నడిచే విధంగా కౌన్సిలింగ్ చేయాలి..
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 02,**భద్రాచలం పట్టణంలో ఇటీవల కాలంలో గంజాయి, మద్యం అమ్మకాలు విపరీతంగా పెరుగుతున్నాయని, వాటిపై పోలీసు శాఖ నిఘా పెంచాలని, విచ్చలవిడిగా పెరిగిపోయిన మద్యం బెల్టు షాపులను వెంటనే మూసివేయాలని, యువతను సన్మార్గంలో నడిచే విధంగా కౌన్సిలింగ్ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ స్టడీ సర్కిల్ ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో భద్రాచలం పట్టణంలో వివిధ కాలనీ లలోని యువకులు గంజాయి కి, మద్యం కి బానిసలై అనేక నేరాలకు పాల్పడుతున్నారని, అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు. తక్షణమే దీనిని నిరోధించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, పోలీసు శాఖ నిఘా పెంచి గంజాయి, మద్యం అమ్మకం దారుల పై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కాలనీలలోని యువత సన్మార్గంలో నడిచే విధంగా అధికారులు కౌన్సిలింగ్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి, సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, బి.బి.జి తిలక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, ఎన్ నాగరాజు, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, నాయకులు బి.జె.ఎల్ పి దాసు, అజయ్ కుమార్ రాయల రాములు ఎర్రంశెట్టి పూర్ణ దేవి ,జి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారికి ఘన నివాళులు అర్పించిన గౌడ సంఘము అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
బడుగు,బలహీనవర్గాలను ఏకంచేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో,ఆయుధసంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి,బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 314 వ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడికి గౌడ సంఘము తరుపున ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలోగౌడ సంఘము రాష్ట్ర
నాయకులుబీసు చందర్ గౌడ్,రంగ సత్యనారాయణ గౌడ్, గడ్డం దశరథ గౌడ్, దంతురి వెంకటేశ్వర్లు గౌడ్, నాతి రాజు గౌడ్, లోడి శంకర్ గౌడ్, బొడిగే వెంకన్న, బూడిద నాగరాజు, రంగ స్వామి, నాతి కృష్ణమూర్తి,నాతి బాలరాజు,పరకాల నర్సయ్య,పరకాల నారాయణ, లోడి శ్రీనివాస్,రంగ శేఖర్, రాంబాబు,సత్తయ్య,మల్లేష్, వెంకటయ్య,భాస్కర్,భిక్షపతి, శేఖర్, నరహరి,రాజు, గణేష్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో అవినీతి బి ఆర్ ఎస్ ని మతోన్మాదా బీజేపీ ని శక్తులను ఓడించాలి.

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చర్ల మండల కార్యదర్శి గా ఎన్నికైన కొండా కౌశిక్.
- చర్ల మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిస్కారం కోసం కష్టజీవుల, యర్రజెండా రాజ్యం స్థాపనకోసం నిరంతరం కృషి చేస్తా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 02,**చర్ల మండల కేంద్రంలో కామ్రేడ్ డీవీకే హాల్ లో జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ పూజారి సామ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి హాజరైన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కెచ్చేలా రంగారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు ముద్దా భిక్షం లు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అవినీతి బిఆర్ఎస్ ను మతోన్మాద బిజెపి శక్తులను వారి మిత్రులను ఓడించాలి లౌకికవాద శక్తులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు అనంతరం పార్టీ అవసరాల రీత్యా ఇప్పటివరకు చర్ల పార్టీ మండల కార్యదర్శి గా ఉన్న కొండా చరణ్ న్ని రిలీవ్ చెయ్యడం జరిగింది ఈ రోజు జరిగిన మండల కమిటీ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు గా ఉంటూ పార్టీ మీడియా ఇంచార్జ్ భాద్యతల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఉన్న కామ్రేడ్(కే కే) కొండా కౌశిక్ ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చర్ల మండల కార్యదర్శి గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు ఈ సందర్భంగా పార్టీ నూతన కార్యదర్శి మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు పార్టీ భాద్యతలు అప్పగించిన జిల్లా మండల పార్టీ నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు పార్టీ తనపై నాపై పెట్టిన నమ్మకాన్ని ఎన్నడూ వమ్ము చెయ్యబోనని అన్నారు. పార్టీ క్రమశిక్షణ కు నిర్మానానికి సిద్ధాంతానికి కట్టుబడి ఉంటానని అన్నారు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు చర్ల మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిస్కారం కోసం కష్టజీవుల, యర్రజెండా రాజ్యం స్థాపనకోసం నిరంతరం కృషి చేస్తా ఈ కార్యక్రమం లో పార్టీ డివిజన్ కార్యాదర్శి కొండా చరణ్, దాసరి సాయన్న, పార్టీ మండల నాయకులు సిమిడి సుజాత, బోద సందీప్ , రెడ్డి, ఉబ్బిడి నాగేష్, మెహమదా తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గారి జీవిత చరిత్ర నేటి తరానికి స్పూర్తిదాయకం

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** సర్దార్ సర్వాయి పాపన్న గారి వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి చౌరస్తా సమీపంలో గల సర్దార్ సర్వాయి పాపన్న గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మల్కాజ్గిరి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గారి ఆశయాలను కొనసాగించాలని , నేటి తరానికి ఆయన జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్పించేందుకు, మరియు మినీ ట్యాంక్ బండ్ పై విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఆ మహనీయుని పేరు మీద జిల్లా ఏర్పాటు చేయాలని గౌడ కులస్తులు అభ్యర్థించగా సానుకూలంగా స్పందించారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మేకల సునీత రాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ ముర్గేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, తెలంగాణ కల్లుగీత పారిశ్రామిక సంఘం నాయకులు ఐలయ్య గౌడ్, మిట్టపల్లి విజయ్ గౌడ్, బండమీది కనకరాజు గౌడ్, చింత మల్లేష్ గౌడ్, బత్తిని నరసింహా గౌడ్, చందర్ గౌడ్, పరుశురాం గౌడ్ ఆంజనేయ గౌడ్, గౌడ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, రావుల అంజయ్య, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, కృష్ణ గౌడ్, ఉపేందర్,బైరా అనిల్, సతీష్, నర్సింగ్ రావు, గణేష్ , ఇతర పార్టీ నాయకులు చంద్రశేఖర్ ,అప్పల శ్రీనివాస్, కిరణ్, నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో సందర్భంగా ప్రత్యేక పూజలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 02,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాకలోని సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా ఆంజనేయ స్వామికి ఉదయం నుండి అభిషేకము, వస్త్రాలంకరణ ,అష్టోత్రము, ఆకుపూజ ,హనుమాన్ చాలీసా వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి సన్నిధికి రావడం, స్వామిని పూజించడం ఎంతో సంతోషంగా ఉందని ,ఆ స్వామి దయవల్ల మాకు అంతా మంచే జరిగిందని అదేవిధంగా ఆ ఆంజనేయస్వామి భక్తులందరికీ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సాకేతపురి ఆంజనేయ స్వామి సేవ సమితి సభ్యులు ,సాకేతపురి హనుమాన్ చాలీసా భక్త బృందం ,గ్రామ ప్రజలు ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# దొంగల బీభత్సం అర్ధరాత్రి ఇంటి తాళాలు పగలగొట్టి 11 లక్షల నగదు చోరీ చేగుంట లో

**చేగుంట. ఏప్రిల్ 02 ( సి కే న్యూస్ )**
చేగుంట మండల కేంద్రానికి చెందిన సోమ రాము అనే వ్యక్తి ఇటీవల తన వ్యవసాయ భూమి అమ్ముకోగా వచ్చిన 11 లక్షలను ఇంట్లో బీరువాలో పెట్టి బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి,చేగుంటలోని సీఎంఆర్ కాలనీలో తను కొత్తగా నిర్మించుకుంటున్న ఇంటి వద్ద సిమెంటు బస్తాలకు కాపలాగా పడుకోగా, తన భార్య వజ్రమని మక్కరాజ్ పేటలో బదువుల ఇంటివద్ద శుభకార్యం ముగించుకొని ఈరోజు ఉదయం 6 గంటలకు ఇంటి వద్ద చూడగా తాళాలు పగలగొట్టి ఉన్న ఇల్లు బీరువా, బీరువాలోని 11 లక్షల నగదు మాయమైనట్టు గ్రహించి భర్త రాము కి ఫోన్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయగా చేగుంట పోలీసులు, క్లూస్ టీం,తూప్రాన్ డిఎస్పీ సోమ వెంకటేశ్వరరెడ్డి, రామాయంపేట



సి.ఐ వెంకటేష్,చేగుంట యస్.ఐ బాల్రాజ్ వచ్చి పరిశీలించి బాధితుని నుండి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అన్ని మతాలను సమానంగా గౌరవించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

మల్కాజ్గిరి లోని పలు ఇఫ్తార్ విందులలో పాల్గొన్న మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు నియమ నిష్ఠలతో సూర్యోదయానికి ముందు నుంచి సూర్యాస్తమయం వరకు అత్యంత భక్తి శ్రద్దలతో ఉపవాస దీక్షతో జరుపుకునే ఇఫ్తార్ విందులో తొలిత మేడ్చల్ మున్సిపల్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ కలిసి హాజరయ్యారు తదుపరి కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి నియోజకవర్గ ఇంఛార్జ్ బండి రమేష్ గారితో పాటు కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హరి వర్ధన్ రెడ్డి, రమేష్ మాట్లాడుతూ దేశంలో మత సామరస్యాన్ని కాపాడేది, అన్ని మతాలను సమానంగా గౌరవించేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, కాంగ్రెస్ పార్టీని ఆదరించి అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత దేశంలోని ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు గార్లు మరియు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలోని మైనార్టీ (ముస్లిం) సోదరులకు సిపిఎం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**ఇఫ్తార్ విందులోసిపిఎం జిల్లా కార్యదర్శిఎండి జహంగీర్ పాల్గొన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు గౌడ్, కల్లూరి మల్లేష్ జిల్లా నాయకులు బొలగాని జయరాములు గౌడ్, రచ్చ గోవర్ధన్ మండల కార్యదర్శి వేముల బిక్షం పట్టణ శాఖ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య మైనార్టీ సోదరులు ఎండి ఉస్మాన్ ఎండి కరీం ఎండి హైమద్ ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలలో 85% Fail

గూడూరు నియోజకవర్గం( TDP):-మన గూడూరు- మన సునీల్



**సి కె న్యూస్:**పార్టీ కార్యాలయం నందు మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ గారు మీడియాతో మాట్లాడుతూ....
నవరత్నాలు మరియు మేనిఫెస్టో కలిపి 199 హామీలు ఇచ్చారు. ఇందులో 17 మాత్రమే అమలు చేశారు
పాదయాత్రలో రాష్ట్రస్థాయి హామీలు 51 ఇచ్చారు ఇందులో 1 మాత్రమే అమలు చేశారు
పాదయాత్రలో జిల్లా మరియు నియోజకవర్గాలలో 480 హామీలు ఇచ్చారు ఇందులో అమలు చేసినవి మూడు మాత్రమే....
చంద్రబాబు గారి ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసింది
పరిశ్రమల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమి రాజధానిని విధ్వంసం చేశారు
బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు 1.14 లక్షల కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారు
2.30 లక్షల ఉద్యోగాల భర్తీపై మాట తప్పారు
అంగన్వాడీలకు తెలంగాణ కన్నా 1000 రూపాయలు అదనంగా పెంచుతామన్న హామీపై మడమ తిప్పారు.
మద్యం నిషేధం చేసి ఓటు అడుగుతాను అన్న హామీకి విరుద్ధంగా మద్యం ఆదాయం 15 ఏళ్లు బ్యాంకులకు తాకట్టు పెట్టారు.
విద్యుత్ చార్జీలు పెంచనన్న హామీకి విరుద్ధంగా 64 వేల కోట్ల విద్యుత్ బారాలు మోపారు.
సిపిఎస్ రద్దు, రైతు రుణమాఫీ, మద్య నిషేధం, అమరావతి అభివృద్ధి, ఇసుక అక్రమ తరలింపు నివారణ లాంటి అనేక హామీలపై మాట తప్పి మడమ తిప్పారు
అయినా 99.5% హామీలు అమలు చేశానని బూటకపు మాటలు చెప్తుంది ఈ ప్రభుత్వం

# నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి-డీపీఓ సురేష్ కుమార్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 02:**గ్రామాల్లో నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీపీఓ సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జానకి రాముడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిపిఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో నీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్కడైనా బోర్లు అవసరం ఉంటే వెంటనే సంబంధిత అధికారికి తెలియజేయాలని గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఏదైనా సమస్య ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో డి ఎల్ పి ఓ యాదగిరి మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి ఎంపీ ఓ ఆంజనేయులు వివిధ గ్రామాల కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి ఉత్సవాలు.



**సీకే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314వ వర్ధంతి ఉత్సవాలు సత్తుపల్లి పట్టణ గౌడ్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక రింగ్ సెంటర్ నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం జరిగినది .

ఈ యొక్క కార్యక్రమంలో ఈడ నాగేశ్వరరావు చిట్టి బొమ్మ రామకృష్ణ కంటేఅప్పారావు మిద్దె రామకృష్ణ చిల్లపల్లి మాధవరావు పామర్తి నాగేశ్వరరావు సందీప్ గౌడ్ ఈడా రాఘవరావు వంగ వెంకటేశ్వరరావు అనిల్ ఈడ శ్రీనివాసరావు నాగుల అప్పారావు మిద్దె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యం వల్లే చంద్రాయ పాలెం ఘటన

**సీ.పీ.ఐ. (ఎం.ఎల్) జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర రావు.**




**సికి న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**చంద్రాయపాలెం భూ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఫల్యం వల్లే పోలీసులపై దాడి ఘటన జరిగిందని సీ.పీ.ఐ. (ఎం.ఎల్ )మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. అనుకోని సంఘటనను సాకుగా తీసుకొని గ్రామాల్లో పోలీసులు దౌర్జన్యం చేసి ఆదివాసీలను చిత్రహింసలకు గురిచేసి జైళ్ళల్లో నిర్బంధించడం అన్యాయం అన్నారు. మంగళవారం సత్తుపల్లి లోని నీలం రామచంద్రయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులపై దాడి ఘటన ఏకపక్షంగా జరగలేదని, సత్తుపల్లి సీ.ఐ ఓ గిరిజన యువకుని వద్ద ఉన్న సెల్ ఫోన్ ని లాక్కొని గల్లా పట్టుకొని అరెస్ట్ చేసే ప్రయత్నం చేయడం వల్లనే పోలీసుల పట్ల అనుమానం వచ్చిందని, దీంతో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించరనే అనుమానం తమకు కలగడం వల్లే దాడికి ప్రయత్నం చేసినట్లు గిరిజనులు తమకు వెల్లడి చేశారని ఆయన పేర్కొన్నారు. ఘర్షణ జరిగే వాతావరణం ఉన్న సందర్భంలో తీసుకునే జాగ్రత్తలు పోలీసులు తీసుకోలేదని అందువల్లే ఇటువంటి ఘటన జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. బుగ్గపాడు, రుద్రాక్షపల్లి, బాసారం ప్రాంతాలలో పేద గిరిజనులు సాగు చేసుకుంటున్న వేలాది ఎకరాల రెవెన్యూ భూములకు పట్టాలివ్వకుండా ఫారెస్ట్ లో కలుపుకోవడం వల్లే ఇటువంటి సమస్యలు ఏర్పడుతున్నాయని వారు అన్నారు. కోనేరు రంగారావు సిఫారసులు ప్రకారం కూడా 60 లక్షల ఎకరాల భూములు ఫారెస్ట్ లో కలిసి ఉన్నట్లు వెల్లడైందన్నారు. ఆదివాసీలు సాగుచేసుకుంటున్న 16 లక్షలు ఎకరాలకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాల్సి ఉండగా కేవలం నాలుగున్నర లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలిచ్చి కే.సీ.ఆర్ ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు గంట శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్, డివిజన్ నాయకులు కోర్స వెంకటేష్, మండల నాయకులు నడికుదురు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఐ జి,ముగ్గురు కలెక్టర్లు,ఐదుగురు ఎస్పీలపై బదిలీ వేటు.


By E-mail/Speed Post

ELECTION COMMISSION OF INDIA
NIRVACHAN SADAN ASHOKA ROAD NEW DELHI-110001

No. 434/AP/SOU3/2024 Dated:2nd April, 2024

To

The Chief Secretary
Government of Andhra Pradesh
Amaravati

Subject: Simultaneous Elections to the Legislative Assembly and House of People, 2024 in Andhra Pradesh: Transfer / Posting of officers - regarding

Sir,

I am directed to state that the Commission has ordered transfer of the following officers with immediate effect: -

a.District Election Officers: -

| Sl. No. | Names of the Officers | |
|---|---|---|
| 1. | Sh. P. Raja Babu, IAS ( SCS,2011) | DEO, Krishna |
| 2. | Smt. M. Gowthami,IAS ( SCS, 2014) | DEO, Ananthapuramu |
| 3. | Dr. Lakshmisha, IAS (RR, 2011) | DEO,Tirupati |

b.Superintendent of Police: -

| | | |
|---|---|---|
| 1. | Sh. Parmeshawar, IPS (SPS, 2016) | SP, Prakasam |
| 2. | Sh. Y. Ravi Sankar Reddy,IPS (SPS, 2007) | SP, Palnadu |
| 3. | Sh. P. Joshua, IPS( SPS, 2016 ) | SP, Chittoor |
| 4. | Sh. K. K. N. Anburajan,IPS ( RR, 2011 ) | SP, Ananthapuramu |
| 5. | Sh. K. Tirumaleshwar,IPS ( SPS, 2010) | SP, Nellore |

c. Inspector General of Police

| | | |
|---|---|---|
| 1. | Sh. G. Pala Raju, IPS, IGP ( SPS, 2005) | IGP, Guntur Range |

2. The Commission has also directed that aforesaid officers should handover the charge to the officer immediate below in rank and these officers should not be assigned to any election related works till completion of simultaneous elections to the Legislative Assembly and House of People, 2024 in Andhra Pradesh. You are further requested that a panel of three Indian Administrative Officer (IAS) for each of the district and panel of three officers of Indian Police Service (IPS) for each of the incumbent post of police officers be furnished by 5:00 PM on 2nd April, 2024 along with their APAR grading for the last 5 (Five) Years & Vigilance Clearance to the Commission.

Yours faithfully,

(Avinash Kumar)
Principal Secretary

**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీలో పలువురు ఉన్నతాధికారులపై ఎన్నికల సంఘం (ఈసీ) బదిలీ వేటు వేసింది. ముగ్గురు ఐఏఎస్ లతో పాటు ఆరుగురు ఐపీఎస్ లను బదిలీ చేసింది. ఎన్నికల ప్రక్రియలో నిర్లక్ష్యంతో పాటు అధికార వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న కారణంతో వీరిపై వేటు పడింది. అటు ప్రధాని సభలో భద్రతా వైఫల్యాలకు సంబంధించి కూడా వేటు వేస్తూ ఆదేశాలిచ్చింది.

ప్రకాశం జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, పల్నాడు ఎస్పీ రవిశంకర్ రెడ్డి, చిత్తూరు ఎస్పీ పి. జాషువా, అనంతపురం ఎస్పీ కేకే అన్బురాజన్, నెల్లూరు ఎస్పీ కె. తిరుమలేశ్వర్?పై బదిలీ వేటు వేసింది. అటు సీనియర్ ఐపీఎస్ అధికారి, గుంటూరు రేంజ్ ఐజీ జి. పాలరాజును కూడా బదిలీ చేసింది. ఓటర్ల జాబితాలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వ్యవహారంతో పాటు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారులుగా ఉన్న మూడు జిల్లాల కలెక్టర్లపై వేటు వేశారు. కృష్ణా జిల్లా కలెక్టర్ పి. రాజబాబు, అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి, తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీషాలపై వేటు వేశారు.

# మంచిని ఆపాలన్న కుట్రతో అవ్వ తాతల మరియు వికలాంగుల సైతం ఇబ్బంది పెడుతున్న ప్రతిపక్షాలు

- వైయస్సార్సీపి గూడూరు పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు
- ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు మేరీగ రేవంత్ చక్రవర్తి



**సికె న్యూస్ ,సింహపురి టుడే (గూడూరు) ఏప్రిల్ 1:** తిరుపతి జిల్లా గూడూరు 1 టౌన్ లో 9వ వార్డులో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేరీగ తనయుడి రేవంత్ చక్రవర్తి ముమ్మర ప్రచారం. మంచికి చెడుకి జరుగుతున్న పోరులో మనమందరం కలిసి కట్టుగా మరొక్కసారి మంచిని గెలిపించుకోవాల్సిన ఆకాంక్షతో అలుపెరగని సైనికులై జగనన్నను ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరొక్కసారి గెలిపించుకోవాలని మనందరి బాధ్యత ఈ బాధ్యతను తప్పకుండా సక్రమంగా అంతఃకరణ శుద్ధితో మనమందరం ఏకమై మన గూడూరు నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ తీసుకురావాలని హృదయపూర్వకంగా ప్రార్థిస్తున్నాన మేరిగ తనయుడు. వైఎస్ఆర్సిపి గూడూరు పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ఒకటో తేదీ అనగానే జగనన్న సైనికులై ఇంటికే రేషన్ మరియు తాతల వికలాంగుల పెన్షన్ ని తెల్లవారుజామున ఐదో గంటకి ప్రతి ఇంటి దగ్గరకు వెళ్లి పెన్షన్ అందజేస్తున్న మంచిని ప్రోత్సహించాల్సింది పోయి అలా కాకుండా కనీసం ప్రోత్సహించకున్నా పరలేదు కానీ ఇలా మంచిని అడ్డుకోవడం ఎంత వరకు కరెక్ట్ అని నేను తెలుగుదేశం పార్టీని అడుగుతున్నాను ప్రజలకి మంచి చేయాలన్న ఆలోచనతో వాలెంటరి వ్యవస్థను స్థాపించడం జరిగింది. వాలంటరీ వ్యవస్థ వల్ల ప్రతి నిరుపేద ఇంటికి రేషన్ మరియు పెన్షన్ ఇవ్వటం వల్ల ఎంతో మేలు చేస్తున్నాడు మా రాజన్న బిడ్డ మా జగన్ మోహన్ రెడ్డి మా ఇంటి బిడ్డ అని అవ్వ తాతలు ఎంతగానో మురిసిపోతూ వాళ్ళ దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని జగన్మోహన్ రెడ్డికి వాళ్ళ ఆనందాన్ని వ్యక్తపరుస్తుంటే ఇవాళ ఆ మంచి ఆపాలన్న ప్రతిపక్షాలు చేసిన కుట్ర ప్రతి ఒక్కరు గుర్తించాలి. మంచికి చెడుకు జరుగుతున్న ఈ పోరులో సరైన గుణపాఠం చెప్పేలా మనమంతా జగనన్నకి సపోర్ట్ గా నిలిచి జగనన్న సైన్యం అంటే ఏంటో అన్నది మరొకసారి చూపేందుకు రానున్న ఎన్నికల్లో జగనన్న సైనికుల సత్తా చాటి చెప్పేందుకు మేమంతా సిద్ధం అని చెబుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కై పాల్పడుతున్న ఏకైక నాయకుడినీ మీరంతా ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటూ మరొక్కసారి గుర్తు చేస్తూ ఉన్నాను మంచికి చెడుకి జరుగుతున్న ఈ పోరులో మంచిని గుర్తించండి మంచి చేసే వారిని ఆశీర్వదించండి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ అధ్యక్షులు బొమ్మిడి శ్రీనివాసులు, ఎంపీపీ బూదురు గురవయ్య,

9వ వార్డు ఇంచార్జ్ ఉప్పల పెంచల గౌడ్, వైఎస్ఆర్సిపి నాయకులు తాళ్లూరు శ్రీనివాసులు, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు దగ్గోలు సురేంద్రబాబు, వైఎస్ఆర్సిపి బీసీ సెల్ కార్యదర్శి బట్ట గోపి యాదవ్ , దాసరి వెంకటేశ్వర్లు యాదవ్ , కోఆర్డినేటర్ రాఘవరెడ్డి, అన్నం మురళి

పురిటిపాళ్యం దయాకర్,

హర్ష రెడ్డి, చింతల శ్రీనివాసులు, ప్రసాద్ గౌడ్, స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ సునీల్ రెడ్డి ,నిఖిల్ సాయి, దయాకర్, బొడ్డు జయరామయ్య మైనార్టీ నాయకులు ఆల్తాఫ్ ,రఫీ, షఫీ, షబ్బీర్ (పండు) గూడూరు వైఎస్ఆర్సిపి మీడియా కన్వీనర్స్ సుశాంత్ భూషణ్ (చందు), సూర్య గౌడ్, దుగ్న వినోద్ కుమార్, టీ జే మార్క్

మరియు వైఎస్ఆర్సిపి గూడూరు టౌన్ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు మరియు వైఎస్సార్సీపీ మహిళా నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రత్యేక రంజాన్ మాసం

- ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 02** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసదీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతి అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడలోని మహమ్మద్ అబ్దుల్ జబ్బర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు పవిత్ర రంజాన్ మాసంలో ఉపాసదీక్షలు ఆచరించే ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగ నిలుస్తాయన్నారు విందులో పాల్గొన్న వారికి మంత్రి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముగ్గురు కలెక్టర్లను బదిలీ చేసిన ఎన్నికల కమిషన్

**సికె న్యూస్**,తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి లక్ష్మీశా బదిలీ

అనంతపురం జిల్లా ఎన్నికల అధికారి గౌతమి బదిలీ

బదిలీ అయినవారిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఈసీ ఆదేశాలు



బాధ్యతలు చేపట్టిన కొన్నాళ్లకే బదిలీ అయిన తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీశా... దీనికి ప్రధాన కారణం తాను బాధ్యతలు స్వీకరించిన వెంటనే తిరుపతి %మీరా%, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు.. ఎన్నికల నోటిఫికేషన్ కు కొన్ని రోజులు ముందు ఈ అంశం తీవ్ర చర్చనీయాంశమైంది ఇప్పుడు బదిలీకి ప్రధాన కారణమైంది...

# ప్రజలకు భద్రత, భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్‌లు. బాపట్ల జిల్లా ఎస్పి వాకుల్ జిందాల్.



**సి కె న్యూస్ బాపట్ల రిపోర్టర్.**బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ ల పరిధిలో కేంద్ర సాయుధ బలగాల తో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు

ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజలకు భద్రత, భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ కేంద్ర సాయుధ బలగాలతో కలిసి బాపట్ల జిల్లా లోని పలు ప్రాంతాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు.బాపట్ల జిల్లా వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో బేతపూడి, వృక్షనగర్, స్టూవర్ట్ పురం మరియూ అద్దంకి పోలీస్ స్టేషన్ పరిదిలో కుంకుపాడు, కొటికలపూడి ప్రాంతాలలో పోలీస్ అధికారులు మరియు వారి సిబ్బంది కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజలకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను పరిరక్షించేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ఫ్లాగ్ మార్చ్ ఎన్నికలలో ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని దానికి జిల్లా పోలీసు అధికారుల సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించారు. ఎక్కడైనా జరిగే అవాంఛనీయ ఘటనలకు అవకాశం ఉన్న యెడల వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 100, 112 లకు లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ.లకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ సూచించారు

# శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానము



**సికె న్యూస్ ,తూర్పుకనుపూరు గ్రామం,చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా.**

జాతర మహోత్సవ ఆహ్వానము...
తేది 2-4-2024 నుండి 5-4-2024 వరకు
జాతర మహోత్సవం అత్యంత వైభవంగా జరుగును.
తేది 2-4-2024 మంగళవారం
జాతర ప్రారంభం,
శ్రీ పోలేరమ్మ వారి నిలపు
సా 6:00 గం॥లకు
శ్రీ అమ్మవారికి అర్ధ రథంపై
సింహవాహన సేవ
తేది 3-4-2024 బుధవారం
యార,శ్రీ గురునాథస్వామి
శ్రీ అంకమ్మ వార్ల ఉత్సవము,
గొల్లల వేడుకలు.
తేది 4-4-2024 గురువారం
శ్రీ గురునాధస్వామి ఉత్సవము.
తేది 5-4-2024 శుక్రవారం
శ్రీ పోలేరమ్మను వెళ్ళనంపు ఉత్సవము.
కావున భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించి తరించవలసినదిగా ప్రార్థన.
ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమములు కలవు.
జంతు బలులు నిషేధించమైనది.
శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానము తూర్పుకనుపూరు గ్రామం,చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా.

# 3.20 లక్షల నగదు పట్టివేత



**సి కె న్యూస్ ఒంగోలు ప్రతినిధి (రవికుమార్ గోగులమూడి)** ఒంగోలు చీరాల జాతీయ రహదారిపై చిన్నగంజాం సమీపంలో టోల్ ప్లాజా సమీపంలో ఏర్పాటుచేసిన అంతర్ జిల్లా పోలీస్ చెక్ పోస్ట్ వద్ద మంగళవారం ఒక బొలెరో వాహనంలో 3.20 లక్షల రూపాయల నగదు పట్టుబడింది.పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒంగోలు వైపు నుండి చీరాలకు వెళ్తున్న ఆ వాహనం అటుగా వచ్చింది. కారులో సోదా చేయగా ఈ నగదు పట్టుబడినట్లు ఎస్.ఐ ఎమ్. శ్రీనివాసరావు తెలిపారు.నగదు స్వాధీన పరుచుకొని విచారిస్తున్నాట్లు తెలిపారు